
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 26, జూన్ 2024
16 పేజీలు



## విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



16లో..

## ఆరు లైన్‌ల రహదారి నిర్మాణంపై కోమటిరెడ్డి

# ప్రత్యేక దృష్టి



2లో..



- ప్రమాదాల నివారణ చర్యలు
- 65వ నెంబర్ జాతీయ రహదారిపై 17 బ్లాక్ స్పాట్స్ గుర్తింపు
- ప్రారంభమైన పనులు
- రహదారి నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వినతి
- ప్రత్యేక దృష్టి సారించిన కోమటిరెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట:** జాతీయ రహదారి 65పై ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ప్రమాద నివారణ చర్యలు చేపడుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితం లేదు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రమాదఘంటికలు మోగుతూనే ఉన్నాయి. ఫోర్ వే చేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు చేప్పట్టినప్పటికీ ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. 65వ నంబర్ జాతీయ రహదారి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విస్తరించి ఉంది. యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల మీదుగా జాతీయ రహదారిని నిర్మించారు. ఈ రహదారి 151.50 కిలోమీటర్ల పొడవు కలిగి ఉంది. నిత్యం ఈ రహదారిపై పంతంగి టోల్ ప్లాజా మీదుగా వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. శుభకార్యాలు ఉన్నప్పుడు రద్దీ మరింత పెరుగుతుంది.

## ఇంచార్జ్ రేషన్ డీలర్‌లు

# ఇంకెన్నాళ్ళు

- లబ్ధిదారులకు తప్పని ఇక్కట్లు
- పరిష్కార మార్గం చూపని అధికారులు



2లో...

భువనగిరి, ప్రభాతవార్త : యేండ్ల తరబడి నుంచి ఇంచార్జ్ డీలర్‌ల వ్యవస్థకు చెరమగీతం పాడకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో సుమారుగా 94 రేషన్ షాపుల డీలర్‌లు ఖాళీగా ఉండడంతో ఆయా మండలాల పరిధిలోని ఇంచార్జ్ డీలర్‌లతో రేషన్ సరుకులను పంపిణీ చేయిస్తున్న సంఘటనలు ఉన్నాయి. గత దశాబ్ధ కాలంగా ఖాళీ అయిన రేషన్ డీలర్‌ల సంఖ్యను భర్తీ చేయకపోవడమే కాకుండా నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలో రేషన్‌డీలర్‌లు లేకపోవడంతో గత ఐదేండ్లుగా పక్కా గ్రామాలలో కొనసాగుతున్న రేషన్ షాపుల వద్ద సరుకులు పొందాల్సిన దుస్థితి నెలకొంది.



2లో...

- రూ.53 లక్షల 89 వేల రుణం పొందిన వైనం
- 8 మంది నిందితుల అరెస్ట్

## బ్యాంక్ ఆఫ్ బరోడాలో

# నకిలీ బంగారంతో మోసం

హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త: నకిలీ బంగారంతో బ్యాంక్ ఆఫ్ బరోడాలో రూ.53లక్షల 89 వేల రుణం పొందిన 8 మందిని అరెస్ట్ చేసినట్లు సిఐ జి.చరమందరాజు మంగళవారం హుజూర్‌నగర్ సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. నేరేడుచర్ల మండలం వైకుంఠపురంకు చెందిన కేశవరపు రాజేష్ బంగారు నగిషీ వృత్తి చేస్తూ మిర్యాలగూడలో కొంతకాలం పని చేశాడని తెలిపారు. ఈ సమయంలో షాపు సక్రమంగా నడవక, అప్పులు పెరగడంతో అక్రమమార్గంలో డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు, తెనాలిలో నకిలీ బంగారు గొలుసు తయారు చేయించి దానిపై ఎవరికీ అనుమానం రాకుండా హాల్ మార్క్ కెడిఎం 916గా దొంగ ముద్ర వేసి  గరిడేపల్లి మండలం రాయినిగూడెంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాకు..

# ఇంచార్జ్ రేషన్ డీలర్లు ఇంకెన్నాళ్ళు

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2165 రేషన్‌షాపులు ఉండగా అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 551, సూర్యాపేట జిల్లాలో 623, నల్గొండ జిల్లాలో 991 రేషన్ షాపులు ఉన్నారు. భువనగిరి జిల్లాలో 2,16,945 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రేషన్‌బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.గతంలో 481 రేషన్ డీలర్లు ఉండగా అవి ప్రస్తుతం 515కు చేరాయి. 219 జనవరిలో నూతన గ్రామపంచాయతీలు ఏర్పడ్డప్పటికి కొత్త రేషన్‌షాపులకు భర్తీ చేయడానికి ప్రభుత్వం జాప్యం చేస్తుండడంతో ఇంచార్జ్ డీలర్లు వచ్చి యేండ్ల తరబడి కొన్ని గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా మరికొన్ని గ్రామాల్లో ఇంచార్జ్ డీలర్లు ఎప్పుడు వస్తారో ...? ఎప్పుడు పోతారో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో కొన్ని గ్రామాల్లోని లబ్ధిదారులు రేషన్‌షాపుల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాయాల్సిన దుస్థితి దాపురించింది. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఖాళీ అయిన రేషన్ షాపు డీలర్లను భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందేమోనని, రేషన్ డీలర్ల కోసం ధరఖాస్తులు చేసుకున్న అనేకమంది నిరుద్యోగ యువతి, యువకులు నిరీక్షణలు చేయకతప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఖాళీ అయిన రేషన్ డీలర్ల స్థానంలో నూతన డీలర్లను నియమించి ఇంచార్జ్ డీలర్ల నుంచి లబ్ధిదారులకు ఎదురవుతున్న అసౌకర్యాలను పరిష్కరించేందుకు అధికారులు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# బ్యాంక్ ఆఫ్ బరోడాలో నకిలీ బంగారంతో మోసం

మొదటి పేజీ తరువాయి

చెందిన బంగారు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకు ద్వారా నియమించబడిన బ్యాంక్ అప్రయిజర్ జిల్లేపల్లి నరేందర్‌కు డబ్బు ఆశ చూపి బంగారం అసలుగా గుర్తించే విధంగా మాట్లాడి రుణం ఇప్పించేలా ఒప్పందం చేసుకున్నారు. ఇలా రుణం తీసుకునే క్రమంలో భార్య వర్షిత, బంధువులు కొమరపూడి వెంకటచారి, కణితి సాయిరాం, స్నేహితులు అగ్రగొర్ల పరుశురాములు, దొనేటి ముఖేష్, మోత్కూరి సూర్యల ద్వారా బ్యాంకులో నకిలీ బంగారాన్ని పెట్టి ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం అప్రయిజర్ నరేందర్ ద్వారా రుణం మంజూరు అయ్యేలా చేసుకొని బ్యాంకు నుండి రూ.53 లక్షల 89 వేలు రుణం మోసం చేసి తీసుకున్నారని తెలిపారు. ఈ విషయంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు ఈనెల 25 న నేరేడుచర్ల మండలం వైకుంఠాపురంకు చెందిన నిందితుడు కేశవరపు రాజేష్ ఇంటి వద్ద ఉండగా పోలీసులు పట్టుకొని విచారణ చేసి ఇందులో భాగస్వాములైన మొత్తం 8 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు.

# ప్రమాదాల నివారణ చర్యలు

మొదటి పేజీ తరువాయి

వాహనాల రద్దీ పెరిగినప్పుడు ప్రయాణం ఇబ్బందిగా మారుతుంది. ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జీఎం జీఎంఆర్ సంస్థ 2010 సంవత్సరంలో రోడ్డు నిర్మాణం చేపట్టింది. టూవేని ఫోర్ వేగా మార్చడంతో వాహనాల రాకపోకలకు సౌకర్యం కలిగింది. ఫోర్ వే నిర్మాణం చేసినప్పటికీ తరచుగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ఘోరమైన ప్రమాదాలు చోటు చేసుకోవడంతో నివారణ చర్యలు చేపట్టక తప్పడం లేదు. ప్రమాదాల నివారణలో భాగంగా జాతీయ రహదారిపై 17 బ్లాక్ స్పాట్స్ గుర్తించారు. అండర్పాస్ వంతెనలు, సర్వీస్ రోడ్లు నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు రూ.375 కోట్ల ప్రభుత్వము విడుదల చేసింది. ఇప్పటికే చౌటుప్పల్ రహదారి చదును పనులను చేపట్టగా, చిట్యాలలో అండర్పాస్ వంతెనకు రాష్ట్ర రోడ్లు అండ్ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా ప్రమాదాల నివారణకు మరికొన్ని చోట్ల అండర్పాస్ వంతెనలు, సర్వీస్ రోడ్లు నిర్మించనున్నారు. ఒక్కొక్క అండర్పాస్ నిర్మాణానికి కోట్ల రూపాయలు వెచ్చించనున్నారు. 20 కోట్ల నుంచి 40 కోట్ల వరకు ఒక్కొక్క అండర్పాస్ నిర్మాణానికి ఖర్చవుతుందని అధికారులు అంటున్నారు. అయినప్పటికీ పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి ప్రమాదాల నివారణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయి. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సాధించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్, పెద కాపర్తి, చిట్యాల, కట్టంగూర్, ఇనుపాముల, టేకుమట్ల, ఎస్పీ కాలేజీ, జనగామ క్రాస్ రోడ్, దురాజ్పల్లి జంక్షన్, ముకుందాపురం, ఆకు పాముల, కొమరబండ క్రాస్ రోడ్, కట్ట కొమ్మగూడెం, మేళ్లచెరువు, శ్రీరంగాపురం, రామాపురం క్రాస్ రోడ్, నవాబుపేట జంక్షన్లను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి వెహికల్ అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణము తదితర పనులను చేపట్టనున్నారు. బ్లాక్ స్పాట్స్‌లో మరమ్మతులు జరిగేటప్పుడు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. జాతీయ రహదారి కావడంతో వాహనాల రద్దీ తీవ్రంగా ఉండటంతో ప్రత్యామ్నాయం మార్గాలను ఏర్పాటు చేసి రహదారుల మరమ్మతులు జరుపుతున్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని పలుమార్లు కలిసి విన్నవించారు. 65వ నెంబర్ జాతీయ రహదారిని ఆరు లేన్ల రహదారిగా మార్చాలని వినతిపత్రంలో కోమటిరెడ్డి కోరారు. పరిశీలిస్తామని మంత్రి గడ్కరి హామీ ఇచ్చారు. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో పనుల ప్రారంభంలో జాప్యం జరిగింది. టెండర్లు ఖరారు కావడంతో పనులు ప్రారంభించారు. సాధ్యమైనంత తొందరలో ప్రయాణికుల ఇబ్బందులు తొలగడంతో పాటు ప్రమాదాలు తగ్గనున్నాయి. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యము కల్పించిన తర్వాత బస్సుల సంఖ్య పెరిగింది. రద్దీ కూడా అధికమైంది. జాతీయ రహదారిపై వాహనాల రాకపోకల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంతో బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి వంతెనలు నిర్మాణంతో పాటు, సర్వీస్ రోడ్లు నిర్మించడం ప్రజలకు ఉపశమనం కలిగిస్తుంది. దసరా, సంక్రాంతి తదితర పర్వదినాల సమయంలో జాతీయ రహదారి వాహనాలతో నిండిపోతుంది.

పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతాయి. ఒక్కసారిగా వాహనాలు బయలుదేరడంతో కళ్లు మూసి తెరిచేలోపు వందల వాహనాలు వెళ్తుంటాయి. సంక్రాంతి పండుగ వచ్చిందంటే హైదరాబాదు నుండి అందరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేరుకుంటారు. ఒక దశలో హైదరాబాద్ రహదారులన్నీ నిర్మానుష్యంగా ఉండిపోతాయి. సంక్రాంతి పండుగ పూర్తవగానే తిరిగి ఆంధ్రప్రదేశ్ నుండి వందల సంఖ్యలో వాహనాలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు చేరుకుంటాయి. ఈ క్రమంలో అక్కడక్కడ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పోలీస్ శాఖ అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో ప్రమాదాలు నివారించే పరిస్థితి కనిపించడం లేదు. పగలు, రాత్రి జాతీయ రహదారిపై పోలీస్ శాఖ పెట్రోలింగ్ నిర్వహిస్తుంది. ఎక్కడ ప్రమాదం జరిగిన క్షణంలో సంఘటన స్థలానికి చేరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రమాదాల నివారణకై గుర్తించిన బ్లాక్ స్పాట్స్ పనులు జరుగుతుండడంతో ఇబ్బందులు తొలగనున్నాయి.

# నేత్రపర్వంగా రామయ్య కల్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయి ద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగలాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగల్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసిం ది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# రామయ్య సేవలో ప్రముఖుడు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని మేజర్ జనరల్ ఆర్కే సింగ్ (రిటైర్డ్), అడ్వైజర్ (ఎలెడ్ బ్యూఈ) తెలంగాణ దర్శించుకున్నారు. భద్రాచలం చేరుకున్న ఆయనకు ఏఎస్పీ పరితోష్ పంకజ్ మర్యాదపూర్వక స్వాగతం పలికారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకోగానే దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలి కారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రద క్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో సాయిబాబా శాలువాతో సన్మానించారు. శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# రికవరీలు తగ్గించే కుట్రలను అడ్డుకోవాలి

అశ్వారావుపేట/సత్తుపల్లి

తెలంగాణా ఆయిల్‌ఫెడ్ యాజమాన్యంలోని పామాయిల్ మిల్లుల్లో రికవరీలను తగ్గించి చూపే ఏ సందర్భాన్నీ అంగీకరించేది లేదని, తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ పామాయిల్ గ్రోయర్స్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య లు స్పష్టం చేశారు. అప్పారావుపేట యూనిట్‌లో అమర్చిన రూ.63కోట్ల అధునాతన పరికరాల నేపధ్యంలో మంగళవారం నాటి ప్రభాతవార్త కధనానికి వారు స్పందించి, తమ సభ్యులతో సందర్శించి వివరాలడిగి తెలుసుకున్నారు. అరిజెంటల్ స్టెరిలైజర్ సత్ఫలితాలనిస్తుండగా, వర్టికల్ విధానాన్ని తేవడంలో ఆంతర్యమేంటని అడిగారు. సాంకేతికను అందిపుచ్చుకోవడం అనివార్యమైన ప్రతిక్రీ, తద్వారా దుష్ఫలితాలొస్తున్నప్పుడు ఆ మార్గం దేనికో తెలపాలన్నారు. ఓ పక్కన ప్రైవేటు ఫ్యాక్టరీల్లో ఈ సిస్టంని అనుసరిస్తున్న సందర్భంలో అక్కడా ఓఈఆర్ గణనీయంగా తగ్గుతున్నదని తెలిసినా, ఇలాంటి నిర్ణయాలవెనుక ఏంజరుగుతున్నదో వివరించాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ సెక్టార్‌లో కేవలం రైతు ప్రయోజనాలనే చూడాలి తప్ప, వ్యాపార లాభాలకూ ప్రాకులాటలు ఎంతవరకూ సబబో ఆలోచించాలన్నారు. అప్పారావుపేట ఫ్యాక్టరీలో అమర్చిన కొత్త ప్లాంట్ల పనితీరు, వాటి ప్రయోజనాలపై తక్షణం స్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

## ప్రైవేటు ఫ్యాక్టరీల ప్రాసెసింగ్ యూనిట్ల పరిస్థితి ఏమిటి

రాష్ట్రంలో ప్రైవేటు కంపెనీలకు కేటాయించిన ఫ్యాక్టరీ జోన్స్‌లో వారు తోటలైతే పెంచారు తప్ప, ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టుకోకపోవడం వల్ల ప్రత్యక్షంగా ఈ పర్యవసానం ఆయిల్‌ఫెడ్ రైతులమీద పడుతున్నదని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ఫ్యాక్టరీలు పెట్టనందున ఆ లేత తోటల్లోని గెలలను వందలకిలోమీటర్ల దూరంలోని అప్పారావుపేట, అశ్వారావుపేట లకు తెచ్చి దింపుతున్నారన్నారు. దీనివల్ల మన ఓఈఆర్ గణనీయంగా దెబ్బతింటున్నదని, అంతే కాకుండా అంతదూరంనుంచి రావడానికి చాలా సమయం కూడా పడుతున్నందున ఆ సరుకు నాణ్యతకూడా ఉండదన్నారు. అందువల్ల రాష్ట్రస్థాయిలో ఆలోచించి, ప్రైవేటు వాళ్ళతో ఫ్యాక్టరీలైనా పెట్టించాలి, లేదా ఏరియానైనా ఫెడరేషన్ వాల్చుకోవాలన్నారు. లేకపోతే ఇలా అత్యధిక రవాణా ఖర్చులు వాళ్ళకిచ్చి ఫ్రూట్‌దిగుమతి చేసుకోవడం సరికాదని తేల్చిచెప్పారు. అప్పారావుపేట ఫ్యాక్టరీలోని డిమక్కుపొడర్‌ని నెలల తరబడి ఇలా నిల్వపెట్టుకుంటే, గాల్లోని తేమ ప్రభావంతో తిరిగి అది తన పాత స్వభావాన్ని సంతరించుకునే ప్రమాదమున్నదని, అందువల్ల టెండర్ కోసం చూడకుండా దాన్ని తొందరగా వదిలించుకోవాలని సూచించారు. సరసమైన ధరలకు రైతులకు అందిస్తే ఎరువుగా వాడుకుంటారని ప్రతిపాదించారు. యాంత్రీకరణ యావత్తూ ఒకే కాంపౌండ్‌లో కేంద్రీకృతం కాకుండా ప్రాసెసింగ్‌ని పలు ప్రాంతాలకు విస్తరించాల్సిన అవసరాన్ని వీళ్ళు నొక్కి చెప్పారు. వీటిపై ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ కూడా స్పందించారు. మల్టీఎఫెక్టివ్ అవాపరేషన్ సిస్టం (ఎంఈఈ) ప్లాంటు అనేది కేవలం డిమక్ పౌడర్‌కోసమో, లేదా అందులో మిగిలిపోయిన సిపిఓ కోసమో కాదన్నారు. పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్ నామ్స్ ప్రకారం ప్రాసెసింగ్ కోసం వినియోగించి, తిరిగి బయటకు తెచ్చుకున్న నీటిని శుద్ధిచేసి, తిరిగి ఫ్యాక్టరీ అవసరాలకోసం వినియోగించడానికే అన్నారు.



# సికిల్‌సెల్ అనీమియాపై అవగాహన ర్యాలీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం సీడీపీవో నవ్యశ్రీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుంచి సికిల్‌సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీను మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ .. జూన్ 19 నుంచి జూలై 3 వరకు ప్రతి పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌లో అంగన్‌వాడీ సెంటర్ నందు, సికిల్‌సెల్ అనీమియా స్క్రీనింగ్ టెస్టులు చేస్తారని, దీని గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి 0 నుంచి 40 సంవత్సరాలలోపు పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం సీడీపీవో నవ్య మాట్లాడుతూ .. ప్రతి అంగన్‌వాడీ టీచర్ తన పరిధిలో ఉన్న అందరికి అవగాహన కల్పించి స్క్రీనింగ్ టెస్టుకు తీసుకురావాలని సూచించారు. ఈ ర్యాలీలో జడ్పీటీసీ సీతమ్మ, ఎంపీపీ లక్ష్మీ, ఎంపీడీవో ఈదయ్య, ఎంపీవో ముత్యాలరావు, తహసిల్దార్ చంద్రశేఖర్, మెడికల్ ఆఫీసర్లు పుల్లారెడ్డి, సుభాష్, శిరీష, ఇతర శాఖల మండల అధికారులు, సూపర్‌వైజర్ ధనలక్ష్మీ, ఎల్‌డీసీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

: ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి

*కొండమల్లేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజా ప్రతినిధులకు అధికారాలు లేనందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్పెషల్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు, గ్రామాలలోని స్పెషల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొండమల్లేపల్లి మండల అభివృద్ధికి పాటు పడాలని అన్నారు. వర్షాకాలం కాబట్టి మండలంలో విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. స్పెషల్ అధికారులు గ్రామాల్లో మౌలిక సమస్యలు తలెత్తకుండా గ్రామాల్లో ప్రజలందరికి అందుబాటులో ఉండాలని



ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకుండా వైద్యాధికారులు అన్ని గ్రామాల్లో పర్యటించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలని మండల కేంద్రంలో నకిలీ విత్తనాల సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ, ఎంపీడీవో రాంరెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ వినోద్ రెడ్డి, మహమ్మద్ అమీర్, వివిధ శాఖల ఏఈలు, స్పెషల్ అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## సేవా రత్న జాతీయ అవార్డును అందుకున్న ఏరుకొండ రాము

*కొండమల్లేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కొత్తబాయి గ్రామానికి చెందిన ఏరుకొండ రాము జూన్ 25వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్‌లింగంపల్లి దొడ్డి కొమరయ్య హాల్‌లో నిర్వహించిన బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్ర స్థాయి సమావేశం సందర్భంగా వెస్టర్న్ ఇండియన్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ వారు అందించేటువంటి అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొం రాము సేవా రత్న జాతీయ అవార్డును వారి చేతుల మీదుగా అందుకున్నారు. గత 10 సంవత్సరాలుగా వైద్యరంగంలో కరోనా సమయంలో సేవలో భాగంగా మందుల నిత్యావసర సరుకులు బ్లడ్ డోనేట్ క్యాంపులో చేసినందుకు గాను సామాజిక సేవ చేసినందుకు గాను అవార్డును గుర్తించి అందించారు. అవార్డును సెలక్ట్ చేసినటు వంటి సెలక్షన్ రాష్ట్ర కమిటీ మెంబర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి 200మంది డెలిగేట్స్ హాజరయ్యారు. బహుజన అకాడమీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సామాజిక ఉద్యమాల్లో పాల్గొని ప్రజలకు చైర్మవై అన్ని వర్గాలను కలుపుకుని పోయి సేవా చేశానని తెలిపారు.

## కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, జూన్ 25 ప్రభాతవార్త*

మంచిర్యాలలోని శ్రావణపల్లిలో గల బొగ్గు గనులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వేలం పాటలో ప్రైవేటు రంగానికి అప్పజెప్పడాన్ని నిరసిస్తూ ఈ నెల 29న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గును తవ్వాలని, వేలం పాట నిర్వహించేందుకు పూనుకుంటుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వేలం



పాట నిర్వహించడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైళ్ల ఆశయ్య, గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, బొజ్జ బాలయ్య తదితరులున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గోత్ర మేళా

*బీబీనగర్, జూన్ 25 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంలో గోత్ర మేళా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్ కె.లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి బిడ్డకు మంచి సమతుల్య ఆహారం పప్పులు, పండ్లు, పాలు, గుడ్లు అన్ని రకాల ఆహారం ప్రతి నెల అంగన్‌వాడి కేంద్రంలో 1-5 తేదీల్లో బిడ్డ మొక్క బరువు, ఎత్తులు చూస్తున్నట్లు తెలిపారు. బిడ్డ అయిన ఎత్తుకు తగ్గ బరువు లేకపోతే ఆ బిడ్డకు అంగన్‌వాడిలో డబుల్ రేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పిల్లల బరువు ఎత్తు ప్రతి నెల చూసుకోవాలని, ఏ స్థితిలో ఉన్నారో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బలింతలు కిషోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు చోరీ

*నూతనకల్,25జూన్,ప్రభాతవార్త:*



ఇంటిముందు నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి పుస్తెలతాడును దొంగిలించిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది.స్థానిక ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామానికి చెందిన కొండ్ర శోభ తన భర్తతో కలిసి తన ఇంటి వరండాలో నిద్రిస్తుండగా, గుర్తు తెలియని వ్యక్తి పుస్తెలతాడు దొంగిలించినట్లు వారు తెలిపారు. శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.సంఘటనా స్థలాన్ని తుంగతుర్తి సిఐ శ్రీను పరిశీలించారు.

# నేరాలు-దారుణాలు

## లారీ కిందపడి యువకుడు మృతి

*మిర్యాలగూడ, జూన్ 25 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం కొత్తగూడెం సమీపంలో లారీ మీద నుంచి ప్రమాదవశాత్తు కిందపడి యువకుడు మృతి చెందినఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం బోటిరాంభాగల్(25) అనే యువకుడుబోర్‌వెల్ లారీపై కూర్చోని వెళ్తుండగా కొత్తగూడెం శివారులో లారీ డ్రైవర్ శంకరయ్య లారీని నిర్లక్ష్యంగా నడపగా ప్రమాదవశాత్తు లారీ మీద నుంచి కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతిని అన్న భువనేశ్వర్‌భాగల్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. మృతుడు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని భస్తర్ జిల్లాజాంగూడ నివాసిగా పేర్కొన్నారు. వీరు బోర్‌బండిపై పని నిమిత్తం రెండు నెలల కింద మిర్యాలగూడ సమీపంలోని చింతపల్లిలో నివాసంఉంటున్నట్లు తెలిపారు.

## ద్విచక్రవాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, జూన్ 25 ప్రభాతవార్త*



ద్విచక్రవాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామ సమీపంలో శివారులో జరిగింది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఒక్కసారిగా గేదెలు అడ్డురావడంతో వాటిని తప్పించబోయిన అదుపు తప్పి కిందపడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నల్లగొండ అనుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, జూన్ 25 ప్రభాతవార్త*



మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలోని గుర్తు తెలియని సుమారు 55 ఏళ్ల వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రైల్వే గెస్ట్‌హౌజ్ దగ్గరలోని ఖాళీ స్థలంలో నిద్రిస్తూ మృతి చెంది ఉన్నట్లు పేర్కొన్నారు. మృతుని ఒంటిపై బ్రౌన్‌కలర్ షర్ట్, నలుపు రంగుషాట్, నెక్కర్ ధరించినట్లు తెలిపారు. మృతదేహాన్నిప్రభుత్వ అనుపత్రి లోని మార్చూరిలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. రైల్వే ఓఆర్‌హెచ్‌కేర్ టేకర్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS, AT HYDERABAD**
**ABR/CF/NO 108 OF 2024**

BETWEEN:-
**M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED,** HIMAYATHNAGAR BRANCH, Rep by its Manager Mr. Venkata Vijaya Kumar ...**DISPUTANT**

AND

**Mr. Vangala Ragava Chari & 6 Others** ...**OPPONENTS**

**OPPONENT No.1:** Mr. Vangala Ragava Chari S/o Vangala Ramaiah, DOB: 10.05.1961, Occ: Prop, Devi Sri Wood Works, Furniture, Velidanda, Garidepally (M), Suryapet Dist-508204., R/O H.No: 2-84, Velidanda, Garidepally (M), Suryapet Dist-508204.
**OPPONENT No.2:** Mr Nemmadi Rambabu S/o Nemmadi Satyam, DOB: 10.01.1977, W/as: School Assistant (Social), Emp.code: 1900339, ZPHS School, Balaji Nagar, Kodad, Suryapet Dist-508206, R/o Plot No.49, Near Urban Nursury, Uttam Padmavathi Nagar, Kodad Suryapet Dist-508206.
**OPPONENT No.3:** Mr Mattapalii Naresh S/o Mattapalli Narasaiah, DOB: 12.07.1996, Occ: Prop, M/S Pooja Medicals Agencies, D.No.3-215/1, Naya Nagar, Kodad Suryapet Dist-508206, R/o H.No.1-13/1,Palararn (V), Ananthagiri (M), Suryapet Dist-508206.
**OPPONENT No.4:** Mr Shaik Meera Hussain S/o Shaik Meera Mohammed, DOB: 01.07.1977, Occ: Prop, M/S Meera Natural Milk, Suppliers, Khammam X Roads, Sri Nagar Colony, Kodad, Suryapet Dist-508206, R/o H.No.3.269/1, Sri Nagar Colony. Near ABCD School, Kodad, Suryaper Dist-508206.
**OPPONENT No.5:** Mr Vangala Ramesh S/o Vangala Raghavaiah, DOB: 04/04/1980, Occ: Prop, M/S Uditha Home Loans, Consultancy, R/o H.No12-155/11/12/64, Uttam Padmavathi Nagar, Kodad, Suryapet Dist-508206.
**OPPONENT No.6:** Mr Anumulapuri Krishnaiah S/o Anumulapuri. Venkataiah, DOB: 10/05/1967, W/AS School Assistant, Emp Code: 1929389, ZPHS School, Gaddipally (V), Garidepally (M), Suryapet Dist- 508201, R/o Plot No:26, H.No: 3-143/26, VV Enclave, KT Annaram Road. Sita Rama Function Hall, Suryapet Town, Suryapet Dist-508213.
**OPPONENT No.7:** Mr Gandham Ranga Rao S/o Gandham Lingaiah, DOB: 15/04/1984, W/AS: P E T. Emp Code: 1951705, ZPHS School, Gondriyala, Ananthagiri (M), Suryapet Dist-508206, R/o: H.No:5-12-SR0001, Srinivasa Nagar, Kodad, Suryapet Dist-506213.

Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.28,24,610/-** (Rupees Twenty Eight Lakhs Twenty Four Thousand Six Hundred Ten Only) same is posted to **04.07.2024** for your appearence before the office of Deputy Registrar of Chits Arbitrator, Redhills, at Hyderabad at 02.30 P.M. If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will he heard and decided exparte.

BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHFFS/ARBITRATOR

**Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**

# సర్వీస్ రోడ్డు నిర్మించాలంటూ రైతులు ఆందోళన

–అస్తవ్యస్తంగా రోడ్డు నిర్మాణంతో రైతులకు ఇబ్బందులు

కోదాడ ప్రభాతవార్త:

కోదాడ నుంచి ఖమ్మం వరకు నిర్మిస్తున్న నాలుగు వరుసల రహదారిలో కోదాడ పరిధిలోని దుర్గాపురం క్రాస్ రోడ్డు వద్ద నిర్మిస్తున్న రింగ్ రోడ్డు వద్ద తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు నిర్మించాలంటూ పలువురు రైతులు మంగళవారం గుత్తేదారు వద్ద ఆందోళన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రింగ్ రోడ్డు చుట్టూ సర్వీస్ రోడ్డు లేకపోవడంతో సుమారు రెండు న్నర కిలోమీటర్లు చుట్టు తిరిగి తమ వ్యవసాయ పొలాలకు వెళ్లవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గతంలో వ్యవసాయ కనెక్షన్‌లకు విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు ఉండేవని, రోడ్డు విస్తరణలో వాటన్నింటినీ తొలగించి మరలా కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించకుండా సదరు గుత్తేదారు రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఎన్ఎస్పి కెనాల్‌పై కల్వర్టు నిర్మించకుండా అస్తవ్యస్తంగా రోడ్డు నిర్మాణం చేపట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



తక్షణమే నేషనల్ హైవే, ఇరిగేషన్, విద్యుత్ అధికారులు, గుత్తేదారులు కల్పించు కొని సర్వే చేసి రైతులకు న్యాయం చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు తూములూరి సీతరామరాజు, భూలోకరావు, వనపర్తి నరసయ్య, తిరపయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, వీరబాబు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## అందని పాఠ్యపుస్తకాలు

నడిగూడెం,జూన్25, ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేసే పాఠ్యపుస్తకాలు నేటికి అందలేదు. జూన్ 1వ తేదీన కళాశాలలు ప్రారంభం అయ్యాయి. ఒకవైపు ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్‌లు జరుగుతున్నాయి. మరోవైపు ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యాయి. విద్యాసంవత్సరం ప్రారంభించి 25 రోజులు అయినా నేటికి రెగ్యులర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో ఇబ్బందులు పడు తున్నారు. వృత్తివిద్యా కోర్సులకు సంబంధించి పాఠ్యపుస్తకాలు వచ్చినప్పటికి రెగ్యులర్ విద్యార్థుల పాఠ్యపుస్తకాలు మాత్రం నేటికి అంద ✓జేయలేదు. జిల్లాలో 7 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ప్రథమ సంవత్సరంలో విద్యార్థులను చేర్పించే పనిలో లెక్చరర్‌లు ఉన్నారు. పాఠ్యపుస్తకాలు రాకపోవడంతో చేరిన విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. పలు చోట్ల తెలుగు మీడియం పుస్తకాలు రాక, ఇంగ్లీష్ మీడియం పుస్తకాలు రాలేదు. కళాశాలలు ప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అమలులో విఫలం అయిందని పలు విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు కూడా త్వరలో ప్రకటించనున్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులు తిరిగి జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరనున్నారు. ఈ లోపే పాఠ్యపుస్తకాలను అందుబాటులో ఉంచి విద్యార్థులకు అందజేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## అన్నదానానికి దాతలు సహకరించాలి

కోదాడ ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీమద్విరాటన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి దేవాయలంలో భక్తులకు ప్రతి మంగళవారం అన్నదానం నిర్వహిస్తున్నామని, అన్నదానానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు కోరారు. మంగళవారం స్వామివారికి ఆలయంలో తెల్లవారు జాము నుండే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయంలో జరుగుతున్న అన్నదాన



కార్యక్రమానికి పట్టణ ప్రజలు పరిసర గ్రామాలకు ప్రజలు భారీ విరాళాలను అందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



**మునగాల ప్రభాతవార్త:**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జీహెచ్ఎం తేజోరామ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కలకోవ జడ్పీ ఉన్నత పాఠశాలలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే మొక్కలు నాటాలన్నారు. కాలుష్య నియంత్రణతోపాటు వర్షాలు సమృద్ధిగా పడతాయి. మొక్కల పెంపకం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, వీరబాబు, మాడుగుల సత్యనారాయణ, నరసింహారావు, వెంకటేశ్వర్లు, నాగమణి, ఎం.సైదులు, సునిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## దాతలు అందించిన సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి ప్రభాతవార్త:

విద్యార్థులు దాతలు అందించిన సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని అనంతగిరి మండలం గొండ్రియాల ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం నందిపాటి సుధాకర్ అన్నారు. మంగళవారం పాఠశాలలో దాత అందే వసుంధర తన తండ్రి శ్రీనివాస్ జ్ఞాపకార్థం సుమారు రూ.5వేలు విలువ చేసే రాత పుస్తకాలు విరాళంగా అందజేసిన సందర్భంగా దాతను అభినందిస్తూ మాట్లాడారు. దాతల సహకారంతో విద్యాభివృద్ధి జరుగుతుందన్నారు. విద్యార్థులు బాల్యం నుంచే ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హమీద్, మల్లి కార్జున్ రావు, ఆర్.శ్రీనివాసరావు, రమా, ఐఈఆర్టీ ఓంకారం, విద్యార్థులు ఉన్నారు.



## కోదాడ





## కాజ్వే మరమ్మత్తులు చేపట్టాలి

నడిగూడెం,జూన్25, ప్రభాతవార్త :

మండలంలోని రత్నవరం గ్రామ చెరువు అలుగుపై నిర్మించిన కాజ్వే దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో మరమ్మత్తులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం కావడంతో పలు చోట్ల కాజ్వేపై గుంతలు పడ్డాయి. దీంతో భారీ వాహనాలు ప్రయాణించే పరిస్థితి లేదు. నిత్యం కాజ్వేపై ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కాజ్వే దెబ్బతినడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. వేసవి కాలంలో కాజ్వే మరమ్మత్తులు చేపట్టాలని పలు సార్లు అధికారులకు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భారీ వాహనాలు ప్రస్తుతం వెళ్ళలేకపోతున్నాయి. పలు సందర్భాల్లో వాహనాలు కాజ్వేపై దిగబడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. తాత్కాలిక మరమ్మత్తులు జరిపించి మామూలు వాహనాలు వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నారు. మరమ్మత్తులు జరిపించకపోతే కూలిపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే కాజ్వే మరమ్మత్తులు జరిపించాలని కోరుతున్నారు.

## నేడు గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

నడిగూడెం,జూన్25, ప్రభాతవార్త :

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించేందుకు సిద్ధం కావాలని మండలం సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి కార్మికులకు తెలియజేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు. వేతనాలను పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పెంచాలని కోరారు. పలు చోట్ల ఏడాది కాలంగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మల్టీపర్పస్ కార్మికులంతా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం

నడిగూడెం,జూన్25, ప్రభాతవార్త :

మండలంలోని రత్నవరం నుంచి తెల్లబెల్లి మీదుగా ఆకుపాముల వరకు బీటీరోడ్డు నిర్మాణంలో అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఉన్న రోడ్డును తవ్వి గుంటలమయంగా మార్చారని, కంకర తేలడంతో పాదాచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. కంకర తేలడంతో ద్విచక్రవాహన చోదకులు కింద పడుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఫోర్ వీలర్స్ సైతం ప్రయాణించాలంటే ఇబ్బందిగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని వివిధ గ్రామాలకు కోదాడకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి గావించాలని అధికారులకు విన్నవించినప్పటికి స్పందన కొరవడిందని ప్రజలు వాపోతున్నారు. వెంటనే నిర్మాణ పనులు పూర్తి గావించాలని కోరుతున్నారు.

## జెర్రిపోతులగూడేం లైన్‌మెన్ సస్పెండ్

చిలుకూరు, జూన్ 25 ప్రభాతవార్త :

మండలంలోని జెర్రిపోతులగూడేం లైన్‌మెన్ పి శ్రీనివాస్ విద్యుత్ వినియోగదారుల నుండి పైసలు వసూళ్ళు చేస్తున్నట్లు వచ్చిన అవినితి ఆరోపణల నేపద్యంలో అతనిని సస్పెండ్ చేసినట్లు డిఈ ఆపరేషన్ హుజూర్‌నగర్ ఎన్ వెంకటకిష్టయ్య మంగళవారం విలేకర్లకు తెలిపారు. విద్యుత్‌శాఖ అనుమతి లేకుండా మండలంలో నాలుగు 10 కేవి, మూడు 25 కేవి, 15 కేవి ట్రాన్స్‌పారమ్స్ ఎస్టిమెషన్ లేకుండా మార్చి వాటికి సంబందించిన డిపి వర్క్, లైన్ వర్క్ చేయడం జరిగింది. అలాగే ఒక కోళ్ల పారంకు ప్రతి నెల రిడింగ్ తిసి బిల్ ఇవ్వకుండా విద్యుత్ చౌర్యం జరుగుతున్న పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా విద్యుత్‌శాఖకు నష్టం కలిగించినందుకు విదుల నుండి తోలగించిన్నట్లు తెలిపారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

బీబీనగర్, జూన్ 25 ప్రభాతవార్త

ఏక కాలంలో రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం వెంకిర్యాల గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆరె నర్సింహా ఆద్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరుకు అచ్చయ్యగౌడ్ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో రైతుల రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించడంతో రైతుల ముఖాల్లో సంతోషం కన్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గండు వసంత బయ్యయ్య యాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు బాలరాజు, కూనోజ్ లక్ష్మీనారాయణచారి, నకిర్త అశోక్, తలారి మల్లేశం, వల్లిపల్లి కుమార్, నాశబోయిన ప్రసాద్, గాయపక భాస్కర్, చెరుకు కుమార్, ఇటికాల నవీన్, చిలుగురాజ్ సతీష్, మహ్మద్ రఫిక్, జవాజ్ మహాంకాళి, మార్త కృష్ణ, బాలయ్య, ఉప్పల మల్లేశం, ఆరె సురేష్, చిలుగురాజ్ నాగేష్, కుంభం శేఖర్, శ్రీకాంత్, జవాజ్ ప్రసాద్ తదితరులున్నారు.



## దత్తాయపల్లి పాల సంఘం చైర్మన్‌గా ఎద్దు నరసింహ ఏకగ్రీవ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి పాల సంఘం చైర్మన్‌గా ఎద్దు నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. నూతన డైరెక్టర్‌గా గిద్దె సుధాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్ద కరుణాకర్, మాజీ ఎంపీటీసీ కొండం రఘురాములు, పాల సంఘం మాజీ చైర్మన్‌లు జిట్టా రాజు యాదవ్, గుండ సత్తయ్య, గుండ బిక్షపతి, ఎద్దు వీరస్వామి, అశోక్, రాజా మల్ల లావణ్య, ఎద్దు భవాని తదితరులు పాల్గొన్నారు.

**-దయ్యం బండ తండా పాల సంఘం చైర్మన్‌గా మహేందర్ నాయక్ ఎన్నిక**

తుర్కపల్లి మండలం దయ్యం బండ తండ పాల సంఘం చైర్మన్‌గా వాకుడోత్ మహేందర్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్‌గా సంతూ నాయక్, మష్రూమ్ మారుని, కళ్యాణ్ లక్ష్మణ్, చిన్న గణేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాము, గణేష్, మాజీ వార్డు సభ్యులు నవనీత, సుధాకర్, ధూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన వర్ర వెంకట్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త, జూన్ 25:



జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హాలియా మున్సిపాలిటీ బీఅర్ఎస్ ఫ్లోర్ లీడర్, జిల్లా కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి దంపతులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి విదేశీ పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకొని స్వదేశానికి విచ్చేసినందున వారిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డ్రగ్స్ నిర్మూలణపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

హాలియా, ప్రభాతవార్త, జూన్ 25:



డ్రగ్స్ నిర్మూలనపై హాలియాలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు లక్ష్య పాఠశాలలో ఎస్.ఐ. సతీష్‌రెడ్డి పర్యవేక్షణలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిస కావద్దని, డ్రగ్స్‌కు బానిస అయితే జరిగే పరిణామాల గురించి వివరించారు. ఈసందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ఈవ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, సతీష్, పీఈటీ యడవల్లి రాంబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన వల్లపు మైసయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యప్రకమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంతయ్య, పల్లపు వెంకటయ్య, పల్లపు మల్లయ్య, పల్లపు కిష్టయ్య, మైసయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పీర్లకొట్టంను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్, జూన్ 25 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డులో గల పీర్ల కొట్టం భూమిని మలిగె గంగమ్మ, మలిగె ఎల్లమ్మలను అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఆక్రమణకు గురైన పీర్లకొట్టం భూమిని పరిరక్షించాలని కోరుతూ పీర్లకొట్టం ముజావర్ ఆధ్వర్యంలో ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు విన్నవించారు. ఆక్రమణకు గురైన పీర్లకొట్టం స్థలంలోకి వచ్చిన మెట్లు, అరుగులు, సంపులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, పీర్లకొట్టం ముజావర్ ఎండి.బాబా, చింతకింది అంజయ్య, కర్రయ్య, కిష్టయ్య, పల్సం సత్యం, శ్రీను, శ్రీధర్, గౌస్, శరీష్ తదితరులున్నారు.

## వర్షాల కోసం బొడ్రాయికి ప్రత్యేక పూజలు

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 25 ప్రభాతవార్త



సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెంలోని శేరి గూడెంలో వర్షాలు కురియాలని ఆకాంక్షిస్తూ మంగళవారం మహిళలు ప్రత్యేకంగా బిందెలో ్ల తీసుకువచ్చిన నీళ్లతో బొడ్రాయికి పూర్ఘులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు సరిపెల్లి శైలజ సత్యనారాయణ, ప్రజ్ఞా నాయక్, తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి, కర్తలా భిక్షమయ్య, నర్సింహా, గ్రామ మహిళలు తదితరులున్నారు.



## నర్సాపురం కిసాన్ చైర్మన్‌గా ఎమ్మ వెంకటేష్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నరసాపురం గ్రామంలో రంగారెడ్డి పాల కిసాన్ ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సంఘం ద్వారా నూతన చైర్మన్‌ను ఎమ్మా వెంకటేష్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలకవర్గం సభ్యులు గుజుకా కొమరయ్య, రామ్‌గళ్ళ నర్సయ్య, ఛిదురుప్పల ప్రభాకర్ రెడ్డి, ఇటికాల సత్తయ్య, రామిడి అశోక రెడ్డి, నీల నర్సింలు, గుంటి మల్లేశం, పిట్టల భాస్కరు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ సానుభూతి

**కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది**

**బాలాజీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గోవింద్ నాయక్**

**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :** ములుగు మండలం మామిడిరేవు పాలెం గ్రామం ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ కరెంటు షాక్‌కు గురై బాలాజీ మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ములుగు జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఏరియా ఆసుపత్రి వద్దకు చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, కార్యకర్తలు ఉన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన సదస్సు

కట్టంగూర్,జూన్ 25,ప్రభాతవార్త



భారత ప్రభుత్వం చేసినటువంటి మూడు చట్టాలు భారతీయ న్యాయ సన్హిత, భారతీయ నాగరిక సురక్ష సన్హిత, భారతీయ సాక్షా అధినియం అనే చట్టాలు వచ్చే జూలై 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన దేశవ్యాప్త అవగాహన సదస్సులో భాగంగా మంగళ వారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పెరుమాండ్ల జ్ఞాన ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా మహిళలకు, చిన్నపిల్లలకు సంబంధించి ఈ చట్టంలో పొందు పర్చిన రక్షణను గురించి వెబినార్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పెరుమాండ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపిఓ వి.సన్నీఅబ్రహం, కార్యాలయ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఎపిఓ కడియం రాంమోహన్, ఎపిఎం కస్పరాజు సైదులు, పంచా యతీ కార్యదర్శులు, ఐకెపి సిసిలు, టిఎలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కట్టంగూర్, జూన్ 25,ప్రభాతవార్త



ఆర్థిక ఇబ్బందులతో ఓ డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ఈదులూరులో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కట్టంగూర్ పోలీసులు, గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం ఈదులూరుకు చెందిన రాపోలు మురళి(39) డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈమేరకు సంఘటనాస్థలాన్ని కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ నన్నెపంగ శ్రీను తన సిబ్బందితో కలిసి సందర్శించారు. కాగా మృతునికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు(కవలపిల్లలు) ఉన్నారు. సంఘటనాస్థలాన్ని సందర్శించిన వారిలో ఈదులూరు మాజీ సర్పంచి అయితగోని నారాయణ తదితరులు ఉన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు : డీఈవో బిక్షపతి

హాలియా, ప్రభాతవార్త, జూన్ 25:





ప్రభుత్వ ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖాధికారి బిల్లారం బిక్షపతి అన్నారు. మంగళ వారం అనుముల మండలంలోని మారే పల్లి, పులిమామిడి గ్రామాల్లోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేలా చూడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అదే విధంగా ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థులను చదివించి సమాధానాలు రాబట్టారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీను, జితేందర్‌రెడ్డి, నర్సింహాచారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## గుర్రెపు డెక్క ఆకు తొలగింపు

బీబీనగర్, జూన్ 25 ప్రభాతవార్త



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తన సొంత నిధులతో మండలంలోని బునాదిగాని కాలువకు రెండు ఇలాచీలు, జెసిబిల సహాయంతో గుర్రపు గెడ్డ ఆకును తొలగింపు కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, ముగ్దుంపల్లి గ్రామ ఎంపిటిసి అమరేందర్‌రెడ్డి, శెట్టి రాములు, కొండల్‌రెడ్డి, లింగస్వామి, కుమార్, మొగ్దుంపల్లి, గొల్లగూడెం, అన్నంపట్ల గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాలల్లో పెరిగిన పిచ్చిమొక్కలు

..దోమల స్వైరవిహారం

..ఇతర కీటకాలకు సైతం నిలయాలుగా మారిన పిచ్చిమొక్కలు

చండూరు,25జూన్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి అడవులను తలపిస్తున్నాయి.దోమలు ఇతర క్రిమి కీటకాలకు ఆవాసాలుగా మారాయి. నివారణ చర్యలు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దోమలు విపరీతంగా పెరిగి వైరల్ ఫీవర్‌కు కారణ మవుతున్నాయి. అడపాదడప కురుస్తున్న వర్షాలకు దోమలు విజృంభిస్తున్నాయి. వీటి నియంత్రణకు ప్రభుత్వం ఏటా పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఫలితం కనిపించడంలేదు. దోమల నియంత్రణకు పిచికారి, ఫాగింగ్ ఒక ప్రణాళికా ప్రకారం జరగడం లేదు. ఫలితంగా చండూరు పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి పిచ్చి మొక్కలు తొలగించడానికి చర్యలు తీసుకోవాలని,అలాగే దోమల మందు పిచికారి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పైలాన్ పార్కులో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

చౌటుప్పల్, జూన్ 25 ప్రభాతవార్త



డా॥శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక పైలాన్ పార్కులో బిజెపి మండల, పట్టణ కమిటీల అధ్యక్షులు చిలుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బత్తుల జంగయ్యగౌడ్, దాసోజు భిక్షమాచారి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె చిరంజీవి, వనం ధనుంజయ్య, దిండు భాస్కర్, పబ్బు వంశీ, కడేవరు పాండు, లగ్గోని పాండు, నరేష్, చింతపల్లి వినయ్‌రెడ్డి, గోశిక నరసింహా తదితరులున్నారు.

## బైండోవర్‌ను అతిక్రమిస్తే కఠిన చర్యలు

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 25 ప్రభాతవార్త



నాటు సారాయి విక్రయించినా, తయారు చేసినా కఠిన చర్యలు తప్పవని రామన్నపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.బాలోజీ నాయక్ అన్నారు. నారాయణ పురం మండలంలో తహశీల్దార్ ముందు బైండోవర్ అయిన వారు ఆ నిబంధనలను ఉల్లంఘించి నాటు సారాయి తయారీ, విక్రయాలు చేపడుతున్న కరంటోతు మనుకు రూ.50 వేల జరిమానా విధించి మంగళవారం వసూలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.




## అర్హులైన విద్యుత్ వినియోగదారులు ధరఖాస్తు చేసుకోవాలి

చండూరు,25జూన్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకానికి అర్హులైన విద్యుత్ వినియోగదారులు ధరఖాస్తు చేసుకోవాలని చండూరు పట్టణ లైన్‌మెన్ షరీఫ్‌పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకొని 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పొందని లబ్దిదారులు తమ రేషన్‌కార్డు,ఆధార్‌కార్డు,మొబైల్ నెంబర్,విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్,ప్రజా పాలన అప్లికేషన్‌ను చండూరు మున్సిపాలిటీ ఆఫీసులో అందించాలని తెలిపారు.

## చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక

..అసోసియేషన్ అధ్యక్షుడిగా అలీ



**చింతపల్లి,25జూన్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అలీ(వార్త పత్రిక) ,ఉపాధ్యక్షుడిగా కేశగోని వరమేశ్వర్(నమస్తే తెలంగాణ) ,ప్రధాన కార్యదర్శిగా ఆరెకంటి రాధాకృష్ణ ( ప్రజా పక్షం), కోశాధికారిగా గోవింద ప్రసాద్ వి3 న్యూస్ ఛానల్) ,సహాయ కార్యదర్శులుగా జిల్లా నర్సింహ(నవ తెలంగాణ), కేశగోని వెంకటేష్(మన తెలంగాణ),పోల అశోక్(సూర్య),గౌరవాధ్యక్షులుగా బాబున్న(నినాదం),కార్యవర్గ సభ్యులుగా వనమాల వెంకటేష్, ముక్తాల శేఖర్, పుప్పాల వెంకటేశ్వర్లు,జోగు వెంకటేష్, ప్రవీణ్‌శర్మ,వసునూరి వెంకటేష్,విఠల్,సతీష్, సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా అలీ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన తోటి రిపోర్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తాం : వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, జూన్ 25 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం ముందుకు సాగుతుందని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం మున్సిపల్ ఛైర్మన్ రాజు అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు పద్దులకు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, ట్రాన్స్‌కో ఏఇ సతీష్, ఇరిగేషన్ అధికారులు, పాలకవర్గ సభ్యులు తదితరులున్నారు.

# ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందించేలా చర్యలు తీసుకుంటాం

<u>*చిట్యాల రూరల్, జూన్ 25, ప్రభాతవార్త:*</u>

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఇంటింటికి మిషన్ భగీరథ నీరు సరఫరా కావటం లేదని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆగ్రామానికి చెందిన పిఏసిఎస్ డైరక్టర్ దోర్నాల రామచంద్రం ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ వెంకటేశ్వర్ల తో పాటు డిఈ నర్సింహ, ఇంజనీరింగ్ అధికారులు మంగళ వారం గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా తీరును పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామంలో మంచినీటి సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై వారితో చర్చించారు. గ్రామంలో మంచినీటి సరఫరా కానీ వార్డుల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంటింటికి మంచినీరు అందించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు గ్రామస్తులకు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈలు అరుణ్ కుమార్, రమేష్,



పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, మాజీ ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, దుబ్బ కుమారస్వామి, చెరుకు స్వామి, బొడిగె బాలరాజు, గోపగోని నర్సింహ్మ, బత్తుల సత్తయ్య, కత్తుల లింగస్వామి, బొడిగె సైదులు, బత్తుల వెంకటేశం, కుంభం భాషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ధర్నా

<u>*చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త:*</u>



ప్రీ ప్రైమరీ స్కూల్ అనుమతులను రద్దు చేయాలంటూ అంగన్వాడీ టీచర్లు స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రైవేట్ స్కూల్‌ల్లో ప్రీ ప్రైమరీకి అనుమతులు ఇవ్వడంతో 26నెలల నిండిన పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూల్‌పై మొగ్గు చూపుతూ అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను పంపడం లేదని తద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు. మండలంలో మొత్తం 52 అంగన్వాడీ కేంద్రాలను నడుస్తున్నాయని తెలిపారు. ఐదు సంవత్సరం నిండు వరకు విద్యార్థులకు కావాల్సిన పౌష్టికాహారం అంగన్వాడీల ద్వారానే లభిస్తుందని వారు తెలిపారు. విద్యార్థులకు సంఖ్య లేకపోవడంతో అంగన్వాడీ కేంద్రానలు మూసివేత గురవుతున్నాయని ప్రీ ప్రైమరీ విద్యను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, లలిత, అలివేలు, మంగ, జానకమ్మ, పరమేశ్వరి, అండాలు, భాగ్యమ్మ, నాగమణి, పుష్పలత, ధనమ్మ, హంసమ్మ, సైదమ్మ, అపర్ణ, బుజ్జమ్మ, పైళ్ళ పద్మ తదితరులు ఉన్నారు.

## వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

<u>*నార్కట్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త*</u>



గ్రామంలో వర్షాలు సకాలంలో కురవాలని , రైతులకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందేలా వర్షపాతం కురవాలని పరడ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రధానార్చకులు గుండెపూడి జానకిరామశర్మ, ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులు, కార్తీక్ శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో దేవులపల్లి వీరారెడ్డి, గోలి రఘుపతి రడెడ్డి, వెల్లెంల సోమిరెడ్డి, గోలి యాదిరెడ్డి, ఉమాకర్ రెడ్డి, ఇందిరమ్మ, యాదమ్మ, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అందరూ సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు

<u>*నార్కట్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త*</u>



రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో తులతూగాలని కోరుతూ నార్కట్‌పల్లి మండల వాకర్స్ టీం సభ్యులు మంగళవారం ప్రసిద్ధ అమ్మవారి దేవాలయం సారల మైసమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలు నిర్వహించిన వారిలో వడ్డెగోని నర్సింహ్మ, వేముల నర్సింహ్మ, బోయపల్లి శ్రీను, పుల్లెంల శ్రీను, జాల సైదులు, తొలుసూరి నర్సింహ్మ, యానాల రాంరెడ్డి, శివ, బొబ్బలి దేవేందర్, మట్టిపల్లి రాజు తదితరులు ఉన్నారు.

## ఎన్ఎస్ఎస్ అవార్డులకు దరఖాస్తులు

<u>*నార్కట్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త*</u>

సెప్టెంబర్ 24 న ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా అందజేసే ఎన్ఎస్ఎస్ అవార్డులకు మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం పరిధిలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మరియు వాలంటీర్ల నుండి జూలై 5వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఎంజియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తాము చేసిన కార్యక్రమాలు ఇతర వివరాలతో జూలై ఐదవ తేదీ లోపు ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో దరఖాస్తులు పంపించాలని, వాటిని పరిశీలించి జాతీయస్థాయి అవార్డులకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు .పూర్తి వివరాల కోసం కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## కెవిపిఎస్ సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

దండు రవి

<u>*నార్కట్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త*</u>



ఈ నెల 26,27 తెదీలలో నిర్వహించే కులవివక్షకు వ్యతిరేక పోరాటం సంఘం శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ శిక్షణా తరగతుల కరపత్రాన్ని మంగళవార ం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఈ సంఘం జిల్లా కమిటి సభ్యులు దండు రవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్‌లు విడుదల చేసి కోరారు.నల్లగొండలోని ఎంవిఎన్ ట్రస్ట్ భవనంలో రెండు రోజులపాటు క్లాసులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.ఈ క్లాసులకు జిల్లా నలుమూలలనుండి ఎంపిక చేయబడిన 200 మంది కేవిపిఎస్ కార్యకర్తలు రెండు రోజులపాటు వివిధ సామాజిక అంశాలపై తర్ఫీదు పొందుతారని తెలిపారు.రాబోయే రోజుల్లో అనేక ఉద్యమాల కోసం కెవిపిఎస్ పోరాటం చేయడానికి సిద్దంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు దండు శంకర్, సిరిపంగి రామలింగయ్య, చింటు, కోళ్ళ సైదులు, దాసరపు ఉపేందర్ , పోకల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## తడి చెత్త పొడి చెత్త బుట్టల పంపిణీ

<u>*చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త:*</u>



మున్సిపాలిటీ 5వ వార్డులో తడిచెత్త పొడిచెత్త బుట్టలను ప్రతి ఇంటికి రెండు బుట్టలను వార్డు కౌన్సిలర్ జడల పూలమ్మ చిన్న మల్లయ్య పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాటాడుతూ వార్డు వాసులంత పరిశుభ్రత పాటించాలని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో 5వ వార్డుకు అధిక నిధులు మంజూరు చేయించి మరింతగా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

<u>*చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త:*</u>

మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో జయలక్ష్మి తెలిపారు. ఈ సమావేశానికి మండలం లోని ఎంపిటిసిలు, సర్పంచులు, మండల అధికారులు హాజరుకావాలని తెలిపారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

<u>*కేతేపల్లి, జూన్ 25, ప్రభాతవార్త:*</u>



కేతేపల్లి పట్టణ కేంద్రానికి చెందిన భీమనపల్లి వెంకన్న సతీమణి మరణించగా మంగళవారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఎంపి చామలకు శుభాకాంక్షలు తెలిపిన అరూరి శ్రీశైలం

<u>*చిట్యాల రూరల్, జూన్ 25, ప్రభాతవార్త:*</u>



భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఎంపికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపిగా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అరూరి శ్రీశైలం ప్రజాపతి ఆయనను ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, కేకు తినిపించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# సేంద్రీయ ఎరువులు, అంతర పంటల లాభాల పట్ల రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంలోని స్వరణ్ పాల్ సింగ్ రైతు వ్యవసాయ క్షేత్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టరు సందర్శించి మామిడి తోటలో అంతర పంటలుగా మిరప, టమాట, ఆనపకాయ సాగును పరిశీలించారు. ఎక్కువ ఖర్చు లేకుండా కేవలం విత్తనాల ఖర్చుతో మాత్రమే రసాయన ఎరువులు వాడకుండా కేవలం తన పొలంలో తయారు చేసిన సేంద్రీయ ఎరువులతో పండించిన పంటను చూసి స్వరణ్ పాల్ సింగ్‌ను అభినందించారు. అంతర పంటల సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ ఎరువులతో అంతర పంటల వలన పంట నాణ్యత, భూసారం రక్షించబడుతుందని, ఇలాంటి వ్యవసాయ క్షేత్రాలను రైతులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, సేంద్రీయ ఎరువులు, అంతర పంటల సాగుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఎడి పద్మావతి, ఎంఎఓ మాధవి తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి ఉత్తమ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తిరుమలగిరి ప్రభాతవార్త:** తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలోని సిసి రోడ్లు, డ్రైనేజీలు, బిక్కేరు వాగుపై బ్రిడ్జి పలు సమస్యలు పరిష్కారం కోసం నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తాటి పాముల వాసి మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డిని తాటిపాముల గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాదులో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని తాటిపాముల నుండి వస్తా కొండూరుకి వెళ్లే వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, చెక్ డ్యామ్ పాఠశాలకు అదనపు గదులు, మహిళా సంఘం భవనం, బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్ గ్రామంలో 25 కెవి రెండు డీటీఆర్లు, సబ్ స్టేషన్ నుండి గ్రామంలోకి సపరేట్ లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామని చెప్పారు. మంత్రి పుట్టిన ఊరు అయినందును అభివృద్ధి చేయడానికి సానుకూలంగా స్పందించారని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో ఎర్ర యాదగిరి, బోయపల్లి కిషన్, నాయిని అంజయ్య, పయ్యంల రమేష్, చెరుకు సోమయ్య, కె.మల్లేష్ ఉన్నారు.

## రైతు భరోసా పథకంపై మంత్రితో వీడియో కాన్ఫరెన్స్

**పెన్‌పహాడ్, 25జూన్,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా రైతు భరోసా పథకంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అధికారులు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు భరోసా పథకం రైతులపాలిట ప్రభుత్వం తీసుకువచ్చిన మేలైన పథకం అన్నారు.ఈ పథకంలో ఎక్కడ కూడా అవనీతికి తావు లేదని,అధికారులు రైతులకు ఈ పథకంపై అవగాహన కలిగించాలని కోరారు.అనంతరం రైతు భరోసా పథకం విధి నిర్వహణలో తీసుకోవాల్సిన ప్రామాణికల గురించి వివిధ జిల్లాల రైతుల నుండి సలహాలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి,మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్,క్లస్టర్ ఏఈవో



డి.సంధ్య,సూర్యాపేట డివిజన్ వ్యవసాయ అధికారులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు ,రైతులు ఊరుకొండ రాధాకృష్ణ,గంగినేని లక్ష్మీకాంతరావు, విజయ్‌కుమార్, మోహన్‌రావు, దేవేందర్,మాధవరావు, వెంకులు, నాగేష్, దుర్గయ్య, మహబూబ్ అలీ, సముద్రాల లక్ష్మయ్య,నాగసరి, పాల్గొన్నారు.

## పోషక ఆహార స్థితి గతులపై నివేదికలు అందించాలి

### మహిళ శిశు సంక్షేమ, వయోవృద్ధుల శాఖ రాష్ట్ర కార్యదర్శి వాకాటి కరుణ




**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లాల్లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించాలని రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ, వయో వృద్ధుల శాఖ రాష్ట్ర కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఉన్నతాధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పూర్వ ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అలాగే కొత్త పుస్తకాలు వచ్చినందున ఆదిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.

అదేవిధంగా పోషక ఆహారం లోపంపై జిల్లాల వారిగా నివేదికలు అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది విధులు బాధ్యతాయుతంగా నిబద్ధతతో చేపట్టాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖపై త్వరలో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక, డీడబ్ల్యూఓ జ్యోతి పద్మ, సీడీపీఓలు పాల్గొన్నారు.

## పార్టీ రైతుల అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన పాల ఉత్పత్తిదారుల సంఘం బాధ్యులు పాడి రైతులకు అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. చిట్యాల పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన అధ్యక్షుడు వరకాంత నరేందర్‌రెడ్డిని ఆయన మంగళవారం అభినందించారు. నూతన డైరక్టర్లు జిట్ట రవి, చిరబోయిన యాదయ్య, రెముడాల ఆనంద్, యాస దేవేంద్రమ్మ, సూదిరెడ్డి లక్ష్మారెడ్డి, జిట్ట యాదయ్య, చిరబోయిన రమేష్, పెద్దగోని ముత్యాలు, మాంద్ర గణేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, నాయకులు ఎద్దులపురి కృష్ణ, బొబ్బిలి రాంరెడ్డి, వరకాంతం శ్రీనివాస్ రెడ్డి, ఏర్పుల పరమేష్ తదితరులున్నారు.

## రైతు పొలంలో పురాతనమైన ఫిరంగులు లభ్యం

### మరికొన్ని పురాతన వస్తువులు.

### పురాతనమైన నాణ్యాలు కూడా లభ్యమైయినట్లు విశ్వనీయ సమాచారం.

### అధికారులకు సమాచారం తెలిసిన తెలియనట్లుగా వ్యవహరించడంపై పలు అనుమానాలు.

**చివ్వేంల, జూన్ 25, ప్రభాతవార్త**

రైతు పొలంలో పురాతనమైన రాజులకాలం నాటి ఫిరంగులు వస్తువులు,నాణెములు,లభ్యమైన సంఘటన మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామ శివారులో శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధానంలో ఉండ్రుగొండ గ్రామానికి చెందిన. అంబటి వెంకన్న, సైదులు, వీరన్న కను ముగ్గురు అన్నదమ్ములు వారి యొక్క వ్యవసాయ భూమి అందరు కలిసి జెసిబితో సదును చేస్తుండగా మొదటిగా ఒక సొరంగ మార్గం ఏర్పడినది దీంతో సదును చేస్తున్న జెసిబి ఒక్కసారిగా ఆగిపోయింది. దీంతో జెసిబి డ్రైవర్ రైతులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు, భయంతో





అట్టి స్వరంగా మార్గాన్ని పూడ్చివేశారు. ఇట్టి విషయం ఆ నోట ఈనోటా పడి మరి కొంతమందికి తెలిసింది తెలిసినవారు సదరు రైతుల వద్దకు వెళ్లి వారికి ధైర్యం చెప్పి, అందులో గుప్తనిధులు ఉంటాయని వాటిని ఎలా నైనా బయటికి తీస్తామని మాకు కొద్దిగా మాత్రమే ఇస్తే సరిపోతుందని మిగతా మొత్తం మీరే తీసుకోండి అని ఆశ చూపారు. ఆశపడ్డ రైతులు మరో రెండు రోజుల నుండి అట్టి సొరంగ మార్గాన్ని రాత్రిపూట మాత్రమే తొవ్వడం మొదలుపెట్టారు. రెండురోజులపాటు తవ్వడంతో అందులో పురాతనమైన రాజులకాలం నాటి రెండు పెద్ద ఫిరంగులు,పురాతన వస్తువులు,నాణ్యాలు వెళ్లినట్టుగా సమాచారం అ పురాతన వస్తువులు, నాణ్యాలు, తీసుకొని, ఆ ఫిరంగులు పెద్దగా ఉండడంతో ఎక్కడ పెట్టాలో తెలియక పక్కనే పెద్ద గుంటదీసి అందులో భద్రపరిచారు అనే సమాచారం. అట్టి భూమి పెద్దగుట్ట సమీపంలో ఉండడంతో పూర్వంలో రాజులు అక్కడ నివసించినట్టుగా ప్రజలు చెప్పున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నంత అధికారులు స్పందించి పురాతనం నాటి వస్తువులను పురాతన శాఖ అధికారులు స్వాధీనం చేసుకొని వాటిని కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుండాల ప్రభాతవార్త:** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గవ్వల ఐలయ్య ఇటీవలే మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ గ్రామ శాఖ పరామర్శించి వారి కుటుంబానికి రూ. 20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎం.రామచంద్రు, బిసి మండల అధ్యక్షులు వట్టిపల్లి రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ బండారి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు పూల వెంకన్న, పూల పెద్దిరాజు, కొత్తపల్లి శ్రీనివాస్, మందుల రాజు, అన్నోజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజాపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్



రాజాపేట ప్రభాతవార్త:

రైతుల సలహాలు, సూచనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అందరికి ఆమోదయోగ్యంగా రైతు భరోసా, రుణమాఫీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం హైదరాబాదు నుండి మంత్రి రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, వ్యవసాయ కమిషన్ కోదండరెడ్డి, వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందనరావు, సైంటిస్టులతో కలిసి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సుల ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజాపేట మండల కేంద్రం రైతువేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రైతులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ పథకాలను చేపట్టబోతున్నందున వాటికి సంబంధించి రైతుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. పథకాల అమలుకు సంబంధించి రైతుల నుండి స్వీకరించిన సలహాలు, సూచనలను ప్రభుత్వానికి మెయిల్ రూపంలో వెంటనే పంపాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సైంటిస్టులు పంటల సాగు పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని రైతు వేదికలలో వారం రోజులలోపు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతాంగానికి సైంటిస్టులతో, వ్యవసాయ అధికారులతో ముఖాముఖి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎంపీపీ బాలమణి, ఎంపీటీసీ డి.రాజు, యాదగిరిగుట్ట డివిజన్ ఆత్మ చైర్మన్ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఉద్యానవన అధికారి సైదులు, ఎ.డి.పద్మావతి, ఎంఎఓ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ ఫైర్ ఆఫీసర్‌గా సుబ్బరామిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 25 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ఫైర్ ఆఫీసర్‌గా పశ్య సుబ్బరామిరెడ్డి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. గరిడేపల్లి మండలం అప్పన్నపేటకు చెందిన సత్యనారాయణరెడ్డి నిర్మల దంపతుల పెద్దకుమారుడైన పశ్య సుబ్బరామిరెడ్డి 2023లో నిర్వహించిన పోలీస్ రి క్రూట్‌మెంట్‌లో ఫైర్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. శిక్షణ ముగించుకొని తొలి పోస్టింగ్ హుజూర్‌నగర్ ఫైర్ ఆఫీసర్‌గా ఆయన మొదటిసారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పశ్య సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ సిబ్బంది సహకారంతోహుజూర్‌నగర్ ప్రాంతంలో తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి సుబ్బరామిరెడ్డి హుజూర్‌నగర్ ఫైర్ ఆఫీసర్‌గా రావడం పట్ల అప్పన్నపేట గ్రామ ప్రజలు, ఆయన బంధువులు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అలాగే సిబ్బంది ఎం.శ్రీనివాసరావు,ఎ.రవిబాబు, ఎస్.సురేందర్‌రెడ్డి, బి.ప్రకాశ్, పి.శ్రీను, సైదులు తదితరులు ఆఫీసర్ సుబ్బరామిరెడ్డికి ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# కోదాడ పట్టణంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

### ప్రభుత్వ ఆసుపత్రి పనితీరును రోగులను అడిగి తెలుసుకున్న కలెక్టర్

కోదాడ ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లాకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మంగళవారం పట్టణంలో ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలతో పాటు పలు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని జనరల్ వార్డు, ఎక్స్రే రూమ్, ప్రయోగశాలలను పరిశీలించారు. ప్రతిరోజు ఎన్ని నమూనాలను సేకరించి రిజిస్టర్లలో నమోదు చేస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుండి ఫార్మసీ కేంద్రాన్ని పరిశీలించి పేషెంట్లకు ఇస్తున్న మందులను, మందుల స్టాక్ వివరాలను, రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రసూతి వార్డును పరిశీలించి అక్కడ వచ్చిన తొగర్రాయి గ్రామం నుండి వచ్చిన కొండపల్లి దీపికను, గుండ్రాల గ్రామం నుండి వచ్చిన మాగి మేరీని ప్రసూతి సమయంలో సిబ్బంది అందించిన వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏరియా హాస్పిటల్ నందు నార్మల్ డెలివరీలు ఎక్కువగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌కి సూచించారు. హాస్పిటల్‌లోని సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరింటెండెంట్, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, ఆర్డీఓ సూర్యానారాయణ, తహసిల్దార్ సాయి గౌడ్, స్టాఫ్ నర్సులు జ్యోతి, ప్రసన్న, లక్ష్మి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను సందర్శించారు. ముందుగా పాఠశాలలోని స్టాఫ్ రూమ్ లోగల హాజరు పట్టికను పరిశీలించి ఉపాధ్యాయుల హాజరు ఎంఈఓను అడిగి తెలుసుకున్నారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. 10వ తరగతి ఇంగ్లీష్ మీడియాం విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో హాజరు ప్రకారం ఉపాధ్యాయులు క్లాస్ రూములలో లేకపోవడం పట్ల కలెక్టర్ వివరాలను ఎంఈఓ సలీం అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గత సంవత్సరం కంటే పిల్లలు తక్కువగా నమోదు కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. 8వ తరగతి చదువుతున్నన్న మల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన విద్యార్థి నందిగామ హరీష్, నయా నగర్‌లో ఉన్న బీసీ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నానని తెలుపగా హాస్టల్లో వార్డెన్ ట్యూటర్‌ల పని విధానాన్ని, భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. అక్కడ నుండి పట్టణంలోని సాలార్జంగ్ పేట, తమ్మర బండ పాలెంలో గల ప్రభుత్వ భూమిని ఈద్గా, షాదీఖానా నిర్మాణం కోసం స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడనుండి చిలుకూరు వద్ద సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కం స్కూల్ బిల్డింగ్ నిర్మాణం కోసం 20 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, ఆర్డీఓ సూర్యానారాయణ, తహసిల్దార్ ఆయి గౌడ్, ముస్లిం పెద్దలు అల్తా హుస్సేన్, బషీర్, వార్డు మెంబర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# పోషక లోపాల నివారణ చర్యలు తీసుకోవాలి



భువనగిరి ప్రభాతవార్త:

పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ సూచించారు. మంగళవారం ఆమె అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కార్యాచరణపై ప్రణాళిక రూపొందించడం జరిగిందని, చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేయడం జరిగిందని, అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని, అంగన్వాడీ కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ అవసరమైన పనులు చేపట్టాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా మహిళా,వృద్ధులు, దివ్యాంగ సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓలు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ నేరం

### చట్టంపై అవగాహన సదస్సు.. అదనపు కలెక్టర్ బి.ఎస్.లత

ప్రభాతవార్త, సూర్యాపేట:

గర్భస్థ లింగ నిర్ధారణ నేరమని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి 100 రోజులు స్పెషల్ అవర్నెస్ క్యాంపైన్‌లో భాగంగా నేడు పీసీపీఎన్‌డీటీ అలాటే ఎంటీపీ చట్టంపై అవగాహన కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కలిసి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయ ప్రోగ్రాం ఆఫీసర్, అంజయ్య మీడియా ఆఫీసర్‌లు రిస్సోర్స్ పర్సన్స్ గా పీసీపీఎన్‌డీటీ, ఎంటీపీ చట్టాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్‌లు, ఏఎన్ఎంలు, సఖి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, సంకల్ప వమిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



మఠంపల్లి జూన్ 25 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచా ర్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘానికి కార్యాలయం ఏర్పాటు చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం నూతనంగా ఏర్పడగా మంగళవారం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ జారీ అయిన సందర్భంగా, సంఘం అధ్యక్షులు కె.వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్, ఉపాధ్యక్షులు చంద్రిక, కార్యదర్శి బి.అనిల్, సంయుక్త కార్యదర్శి వీరబ్రహ్మంలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజును కలిసి సంఘం కార్యాలయ నూతన భవనాన్ని జిల్లా కోర్టు భవనముల ప్రాంగణములో కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. న్యాయమూర్తి స్పందిస్తూ భవనాన్ని కేటాయించుటములో తగిన చర్యలు తీసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాంకోటికి ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా ఏర్పడిన సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా ఉద్యోగులు క్రమశిక్షణతో, పూర్తి అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వారి సంక్షేమానికి ఉద్యోగుల సంఘం మరింత కృషి చేయాలని తెలిపారు.

# రైతు భరోసా అమలుపై అభిప్రాయ సేకరణ

మిర్యాలగూడ, జూన్ 25 ప్రభాతవార్త

రైతులకు పెట్టుబడి సహాయం కింద కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న రైతు భరోసా పథకం అమలుపైమంగళవారం స్థానిక రైతువేదికలో సంతకాల సేకరణ చేపట్టారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తంకార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్‌లో రైతు భరోసా విధి విధానాల రూపకల్పన అమలు తీరుతెన్నులపై అభిప్రాయ సేకరణ చేపట్టినట్లు మిర్యాలగూడ డివిజన్ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులుముదిరెడ్డి నర్సిరెడ్డి, వేములపల్లి, మాడ్గులపల్లి ఏఓలు రుష్మేంద్రమణి, సైదానాయక్, వ్యవసాయ విస్తీరణాధికారులు అజ్మీరా



సైదులునాయక్, రమేష్, షఫీ, హిమబిందు, స్వప్నరెడ్డి, సంతోష్, నితిన్, వేణుగోపాల్, నరేష్,పార్వతిరైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యనభ్యసించే బిసి విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజు చెల్లించాలి

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

మిర్యాలగూడ, జూన్ 25 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యనభ్యసించే పేద విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్టు ద్వారా ఉత్తరాలు పంపించినట్లు బిసి యువజన సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతిబిసి విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకొని ఎంతో మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందన్నారు.రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత బిసి విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందని పరిస్థితి నెలకొందని, పదివేల లోపు ర్యాంక్ నిబంధన పెట్టి చాలా మంది పేద విద్యార్థులను ఇంజనీరింగ్ చదివే అవకాశం లేకుండా చేసిందన్నారు.



నేటి ప్రభుత్వమైనా బిసి విద్యార్థుల పట్ల ప్రేమ చూపించి ఇంజనీరింగ్ చదివే ప్రతి పేద విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి శ్రీనివాస్, నరసింహ, మహేశ్వరపు నరేష్, హరి, నవీన్, కిరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల సాంకేతిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## - డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 25 ప్రభాతవార్త



ప్రజా పాలనకు దరఖాస్తు చేసుకున్న పేదల దరఖాస్తుల సాంకేతిక సమస్యలు పరిష్కరించి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌.కె.మన్సూర్ అలీ అన్నారు. మంగళవారం ప్రజా పాలన దరఖాస్తుల అర్హులైన లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోరుతూ హుజూర్‌నగర్ మున్సిపల్ కమీషనర్ ఎ.శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల కిందట ఆరు సంక్షేమ పథకాలు అమలుకోసం ప్రజా పాలన కార్యక్రమం కింద దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో దరఖాస్తుల్లో ఉన్న తప్పులను సరిచేసుకోవడానికి రెం డు సార్లు అవకాశం ఇచ్చారని కానీ చాలా మంది చదువురాని నిరుపేదలు ఈ అవకాశాన్ని వినియోగించుకోలేక ఆరు హామీల్లో ప్రస్తుతం అమలవుతున్న ఉచిత కరెంట్, గ్యాస్ రాయితీ వంటి పథకాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వ పథకాలు అందటానికి ఏం చేయాలోపాలుపోక నిత్యం అనేకమంది పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అధికారులు ఈ విషయంలో స్పందించి పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా సాంకేతిక సమస్యలను పరిష్కరించి వారిని అర్హులను చేసేలా కృషి చేయాలన్నారు. హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో సదరం క్యాంప్ నిర్వహించి వికలాంగులకు సర్టిఫికెట్లు అందించేలా జిల్లా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని వర్షాకాలంలో గ్రామాలలో, పట్టణాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచి విష జ్వరాలు, కలరా, డయేరియా వంటి వ్యాధులు సోకకుండా దోమల మందు పిచికారీ చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య, పట్టణపార్టీ ఉపాధ్యక్షులు కోలపూడి యోహాన్, గొట్టెముక్కల రాములు తదితరులు పాల్గొన్నారు.

# 36 ఫిర్యాదులు

నార్కట్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో కూడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తసుకువెళ్ళడానికి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.పంచాయితీ రాజ్ అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెవెన్యూ 23, పంచాయత్ రాజ్ 8, విద్యుత్ 2, ఆర్అండ్ బి 3, మొత్తం 36 ఫిర్యాదులు అందగా వాటిని 15 రోజులలో పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమేష్, బిసిడబ్ల్యుఓ, నోడల్ అధికారి కె.ఉమేష్, ఎంపిడిఓ , ఎంఆర్ఓ,ఎంపిఓ, మండల స్థాయి అధికారులు మరియు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన కాపర్తి మనోజ్ రంగారెడ్డి జిల్లా కందుకూరు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ గురుకుల కళాశాల నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నేషనల్ రబ్బీ గేమ్‌కు సెలెక్ట్ అయింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, తోటి విద్యార్థులు, గ్రామస్తులు మనోజ్‌కు అభినందనలు తెలిపారు.



మిర్యాలగూడ

వార్త

# అధిక ఫీజులను నియంత్రించాలి

మిర్యాలగూడ, జూన్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నప్పటికీ నేటికి పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు జగన్, సైదానాయక్‌లు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటి తహశీల్దార్‌కు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, వాటిని వెంటనే నియంత్రించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సుమన్, వీరన్న, సిపాయి, అఫ్రోజ్, సాయి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# 16వ సారి రక్తదానం

నార్కట్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త



రక్తదానం ప్రాణదానం అని నమ్ముతూ ఎక్కడ ఎవరికి అవసరమైనా రక్తదానం చేయడం ఎంతో మంచిదని ఆపదా బంధు ఫౌండేషన్ పంజాల శశికుమార్, దూద నాగరాజులు అన్నారు. మండలంలోని కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆపరేషన్ కొరకు రెండు యునిట్ల రక్తం కోసం ఒక రోగి ఎదురుచూస్తున్నట్లు తెలవగానే వారు హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని రక్తం దానం చేశారు.ఓ పాజిటివ్ రక్త దాత దైదనాగరాజు 16వ సారి రక్తదానం చేశారు.అడగగానే స్పందించిన నాగరాజుకు శశి కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ అందరికీ ఆదర్శంగా నిలిచినందుకు అభినందనలు తెలిపారు.

# విద్యాశాఖకు మంత్రి లేకపోవడం విడ్డూరం

నార్కట్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యాశాఖకు మంత్రి లేకపోవడం విడ్డూరమని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బిఎస్పీ అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్ అన్నారు.కొట్లాడి తెలచ్చుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని గద్దెను పెట్టిన ప్రతిపక్షంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రిని



కేటాయించకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.గత 10 సంవత్సరాలలో దాదాపు 6000 పైగా పాఠశాలలు మూతపడ్డాయని ఇప్పటి ముఖ్యమంత్రి స్వయంగా వ్యాఖ్యలు చేశారు కానీ అధికారంలోకి వచ్చినాక వాటిపై ఎక్కడ ఆకూడా దృష్టి సారించడంలేదని ఆయన విమర్శించారు.విద్యాశాఖకు ఒక మంత్రి లేకపోవడం వల్ల ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ఇష్టానుసారంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని , ఇది పేద బలహీన వర్గాలను విద్యకు దూరం చేసేలా ఉందని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణలో యువత పాత్ర కీలకం



**త్రిపురారం,25జూన్,ప్రభాతవార్త:** సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడంలో యువత పాత్ర కీలకమని ఎస్ఐ కైగూరి వీరశేఖర్ అన్నారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణ వినియోగం సందర్భంగా యువతను చైతన్య పరిచేందుకు మంగళవారం మండలంలోని కంపసాగర్ ఆదర్శపాఠశాల,పెద్దదేవులపల్లి జెడ్పీహెచ్ఎస్‌లలో విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించారు. జిల్లా ఉన్నతాధికారి ఆదేశాలమేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా ,కలిగే దుష్ప్రయోజనాలు-యువత పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో యువత యూనిఫాంలేని పోలీసులుగా బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.ఈ వ్యాసరచన పోటీల్లో విజేతలైనవారికి జిల్లా స్థాయిలో బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల,ప్రధానోపాధ్యాయులు రామావత్ రవి నాయక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ,తదితరులు ఉన్నారు.

# త్వరితగతిన పనులు పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ ప్రియాంక



**మోతె,25జూన్,ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ప్రియాంక తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆమె రికార్డులు తనిఖీ చేశారు.అదనపు కలెక్టర్ వచ్చిన సమయంలో ఎంపిడివో కార్యాలయంలో లేకపోవడంతో ఎక్కడికి వెళ్లారని ఎంపిడివోపై అసహనం వ్యక్తం చేశారు.సిబ్బంది తప్పక సమయపాలన పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. మండల కేంద్రంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించి,పాఠశాల ప్రారంభమై15 రోజుల కావస్తున్నా నేటికీ నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో అధికారులపై ,గుత్తేదారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లి వారం రోజుల్లో వస్తానని అప్పటివరకు పనులు పూర్తి చేయాలని వారికి సూచించారు. రికార్డు లేకుండా ముందస్తుగా బిల్లులు ఇవ్వడంపై అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు పని తీరు మార్చుకోవాలని,లేనట్లయితే చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడివో హరిసింగ్ నాయక్,ఇరిగేషన్ ఏఈ లింగయ్య, ఎంఈవో గోపాలరావు, ఏపివో నగేష్,ఏపిఎం వెంకయ్య,ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా



**హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 25 ప్రభాతవార్త** గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలంటూ నేడు సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సి ఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం వద్ద జరిగిన సిఐటియు గ్రామ పంచాయితీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అదే మాదిరిగా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గ్రామ పంచాయితీ కార్మికులకు నెల నెల వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనంతో ఎక్కువ పని చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు తక్షణం పెండింగ్ వేతనాలను చెల్లించాలని లేని ఎడల దీర్ఘకాలిక నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పోసనబోయిన హుస్సేన్, అసాన్‌మియా, వీరారెడ్డి, నాగేశ్వరరావు, రంగారెడ్డి, నాగరాజు, కాటయ్య, రత్నం, కొండలు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



**హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 25 ప్రభాతవార్త** జూన్ 30, జూలై 1వ తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని అమర వీరుల భవనంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరప త్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నుండి ఎంపిక చేయబడిన 200 మంది కెవిపిఎస్ కార్యకర్తలకు రెండు రోజులపాటు వివిధ సామాజిక అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవ సమానత ్వం కుల నిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2004 నుండి 2013 వరకు సుదీర్ఘంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట సాదన కోసం రాష్ట్రంలో 102 సామాజిక ప్రజా సంఘాలను ఐక్యం చేసి పోరాడి చట్టాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్నో వివక్షతలకు వ్యతిరేక ంగా పోరాడిన ఘనత కెవిపిఎస్‌దే అన్నారు. కెవిపిఎస్ భవిష్యత్‌లో చేసే సామాజిక ఉద్యమాలలో మేదావులు, స్వచ్ఛంద సంస్థలు, నాయకులు పాటుపడాలన్నారు. రాజకీయ శిక్షణ వల్ల భవిష్యత్‌లో కెవిపిఎస్ మరింత బలపడుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలనా న్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మీసాల వీరబాబు, గొబ్బి అబ్రహాం, శీలం శ్రీను, పోసనబోయిన శ్రీను, చింతకాయల శంభులింగం తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# 12 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

**మోత్కూర్,ప్రభాతవార్త:** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఇందిరానగర్ ప్రాంతంలో అన్యపు మురళి ఇంటిపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న 12 మందిని మంగళవారం అరెస్టు చేసినట్లు మోత్కూరు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. పలువురు చెప్పిన సమాచారం ప్రకారం పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్ట్ చేసిన రూ.17వేల నగదు, ఐదు బైకులను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

**హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 25 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కూన్‌రెడ్డి మీనారెడ్డి ధనలక్ష్మి దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకట చలపతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, శ్రీను, వంశీకృష్ణ, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 25 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని 20వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన తురక కొండలు కుటుంబానికి మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌రూ.5 వేలు ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా దొంతగాని శ్రీనివాస్ ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పండ్ల హుస్సేన్‌గౌడ్, దొంతగాని జగన్, గండు అర్జున్, చల్లా కొరివి, తురక వీరబాబు, కొల్లూరి రాము, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

## పిఎసిఎస్ ఖాతాలో మిగులు బడ్జెట్: చైర్మన్ మొగులగాని మల్లేష్



ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంను అభివృద్ధి దిశగా నడిపించామని ఆ సంఘం చైర్మన్ మొగులగాని మల్లేశం అన్నారు. మంగళవారం మహాజన సర్వసభ సమావేశంకు చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాల ఏడు నెలల కాలంలో సొసైటీని అభివృద్ధి బాటలో నడిపించామని చెప్పారు. గతంలో ఎల్టీలోనూ 65 లక్షలు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఏడు కోట్ల వరకు ఎల్టీ లోన్లు ఇస్తున్నామని, అలాగే క్రాప్‌లోనూ రెండు కోట్ల 65 లక్షలు ఉండేదని, ఇప్పుడు దాన్ని 10 కోట్ల వరకు ఇచ్చామని, శారజీపేట ప్రభుత్వం నుండి సుమారు రెండు ఎకరాల భూమిని పొంది అక్కడ గోదాములు నిర్మించి కిరాయిలకు ఇవ్వడం జరిగిందని, గతంలో పోలిస్తే రూ.80లక్షల మిగులు బడ్జెట్‌తో సహకరా సంఘం అభివృద్ధి చెందిందని, క్రాక్ లోన్లు, చిరు వ్యాపారుల రూ.50 వేల లోన్‌లతో ఆర్థికంగా సహాయ సహకారాలు అందజేశామని, ఈ సందర్భంగా చిరు వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ బ్యాంకులు ఎక్కడలేని విధంగా రైతులకు, విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్లు అందించిన ఘనత పీఎసిఎస్‌దే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్లు కూళ్ల సిద్ధులు, ఆరె మల్లేశం, గవ్వల నరసింహులు, బీస కృష్ణంరాజు, దడిగే అంజయ్య, బైరపాక లక్ష్మి, సీఈఓ వెంకట్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, రైతులు, కుండే సంపత్, వస్పరి బాలయ్య, ఆనంద్, పోరెడ్డి శ్రీనివాస్, ఎగ్గిడి శ్రీనివాస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి వార్త



# మందనపల్లి నూతన చైర్మన్‌గా నోముల వెంకటేష్

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో మందనపల్లి గ్రామంలో మదర్ డైరీ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షునిగా ఎన్నికలు మంగళవారం స్థానిక మందనపల్లి పాల సెంటర్ కార్యాలయంలో నిర్వహించారు. నూతన చైర్మన్‌గా నోముల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి రైతుల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని, పాడి రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చేస్తానని, ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘం డైరెక్టర్లకు, పాల ఉత్పత్తిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన డైరెక్టర్ శోకం వెంకటేష్, ఐల స్వాతి ఈ కార్యక్రమంలో ఉట్కూరి సురేష్, కడకంచి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాల్ల బ్యాడ్జీలతో ఎమర్జెన్సీ రోజును వ్యతిరేకిస్తూ నిరసన

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో జూన్ 25న ఎమర్జెన్సీ రోజుగా ప్రకటిస్తూ.. మంగళవారం పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశయం భాస్కర్ మాట్లాడుతూ.. జూన్ 25 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసే విధంగా ఎమర్జెన్సీ కర్ఫ్యూ విధించి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడుతారో వారిని జైల్లో వేసి ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెబతారని, ప్రతి కార్యకర్త ఎమర్జెన్సీ రోజుకి వ్యతిరేకంగా మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొతంశెట్టి రవీందర్, నర్ల నర్సింగరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శులు యెన్నం శివకుమార్, ఉట్కూరి అశోక్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, ఫకీరు రాజేందర్ రెడ్డి, పట్నం కపిల్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతారంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తున్నట్లు కేబినెట్ అమోదించడాన్ని హర్షిస్తు అనంతారం గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం చిత్రపటాలకు గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచన విఠల్ వెంకటేశ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర మహేష్, సల్ల పాండు, రైతులు అంజమ్మ, ఇందిరమ్మ, ఐలయమ్మ, కళ్లెం సత్యనారాయణ రెడ్డి, రాజిరెడ్డి, సత్తయ్య, రాజయ్య, మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. మంగళవారం పట్టభద్రులల ఎమ్మెల్సీగా గెలుపొందిన తరువాత మొట్టమొదటిసారిగా తన సొంత గ్రామమైన తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. క్రేన్‌తో భారీ గజమాలని వేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం పిఎన్ఆర్ కళ్యాణ వేదికలో విజయోత్సవ సభను నిర్వహించారు. ఆయనను నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఓట్లు వేసి గెలిపించిన పట్టభద్రులు అందరికీ ఎల్లకాలం రుణపడి ఉంటానని అన్నారు. విద్యార్థుల, యువకుల సమస్యల పరిష్కారానికి తన ంతు కృషి చేస్తానని అన్నారు. అన్న సొంత మండలం అయిన తుర్కపల్లి మండలాన్ని అన్ని రకాలుగా నిధులతో అభివృద్ధి చేస్తానని అన్నారు. తన చదువుకున్న గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.500లక్షల విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా తన తండ్రి పేరు మీదుగా మరో రూ.5లక్షల విరాళాన్ని ప్రకటించారు. రాబోవు కాలంలో రాష్ట్రంలో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పనలో ఎల్లవేళలా అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తామని అన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సెట్టయ్య, సీత నారాయణ, పలుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలంటూ సిద్దిపేట డిఎంకు వినతి

రాజాపేట ప్రభాతవార్త:

సిద్దిపేట జిల్లా బస్ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డిని మంగళవారం కలిసిన రాజాపేట మండలం, నర్సాపూర్ గ్రామ ప్రజలు, సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రాం సాంగర్ గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ఇది వరకు సిద్దిపేట నుండి కొమురవెల్లి, రాం సాగర్, రాజాపేట, జగదేవ్ పూర్ మీదుగా ఈసీఐఎల్ వరకు బస్ సర్వీసు నడిపించారని మధ్యలో బస్ సర్వీస్ సేవలు నిలిచిపోయాయని, తిరిగి సర్వీసు సేవలను పునరుద్ధరించాలని డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ అంశంపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే తమ గ్రామానికి సిద్దిపేట నుండి బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిం చడంతో తమ గ్రామ ప్రజలతో పాటు, చుట్టుపక్కల గ్రామాల వారికి కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ సర్పంచ్ గోపిరెడ్డి, మాజీ సర్పంచ్ ఉప్పలయ్య గౌడ్, రామిడి మోహన్ రెడ్డి, రామిడి అశోక్ రెడ్డి, ఎమ్మ భాస్కర్, ఇరిటపు రాజిరెడ్డి, దొబ్బసి శ్రీను అంబేద్కర్, ప్రకాష్, భాను, నర్సింహులు, మాలి మహేందర్ తదితరులు పాల్గొన్నారు




హుజూర్ నగర్ వార్త

# వెంకటేశ్వరస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 25 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న గోదా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం స్వామివారికి యాగశాల ప్రవేశం, గరుడ హోమం, పూర్ణాహుతి, ధ్వజారోహణ, బలిప్ర సాదం నిర్వహించి అనంతరం సం తానార్దులకు గరుడ ప్రసాద నివేదన, సామూహిక విష్ణు సహస్రనామం, స్తోత్ర పారా యణం తోపాటు పలు భక్తి కార్యక్రమాలు రంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పులిచింతల నారాయణరెడ్డి, ప్రధాన





కార్యదర్శి బెల్లంకొండ వెంకటనారాయణగౌడ్, కోశాధికారి తాటికొండ రంగారెడ్డి, గౌరవ అధ్యక్షులు దేవరం రవీందర్‌రెడ్డి, ముస్కులనర్సి రెడ్డి, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు ఈ పూజా కార్యక్రమంలో వేలాదిగా పాల్గొన్నారు.

## మాదిగ దండోరా రజతోత్సవాల సంబరాలు విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 25 ప్రభాతవార్త

జూలై 7న హైద్రాబాద్ రవీ ంద్రభారతిలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య అధ్యక్షతన జరిగే మాదిగ దండోరా రజతోత్సవ సంబరాలను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో రజతోత్సవ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ 1994లో ఉమ్మడి రా ష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఇదుమ్మరులో ఆవిర్భవించిన ఆవిర్భవించిన మాదిగ దండోరా ఉద్యమం ఆ తర్వాత మాదిగ రిజర్వేషన్ పోరాటసమితిగా మార్పు చెంది ఏబిసిడి వర్గీకరణ కోసం రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొని 12 మంది మాదిగ సోదరులు అమరులయ్యారని తెలిపారు. ఎంఆర్‌పిఎస్ ప్రధాన లక్ష్యం ఏబిసిడి వర్గీకరణే అని పేర్కొంటూ ఉద్యమ లక్ష్యం ఆకాంక్షలు నెరవేర్చేందుకు మరింత సమిష్టిగా ముందుకెళ తామన్నారు. హైద్రాబాద్‌లో జరిగే రజతోత్సవాల వేదికగా ఎంఆర్‌పిఎస్ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని




విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రావూరి విజయభాస్కర్, పట్టణ అధ్యక్షులు రెడపంగురాము, నాయకులు మిద్దె వెంకటేశ్వర్లు మాదిగ, కస్తాల రవీందర్, బందారు శంకర్, కందుకూరి రాము, కస్తాల సైదులు, గుండెపంగు కృష్ణ, పిడమర్తి వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంస్థల నిర్మాణం కోసం 20 ఎకరముల ప్రభుత్వ భూమిని పరిశీలించిన ఆర్డీవో

మేళ్లచెరువు జూన్ 25 ప్రభాతవార్త

మండలంలోని రేవూరు గ్రామ పరిధిలో సర్వే.నెం.1088లో ప్రభుత్వ సంస్థల నిర్మాణం కోసం 20 ఎకరముల ప్రభుత్వ భూమిని మంగళవారం హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు పరిశీలించారు. తదుపరి రేవూరు పరిధిలో ఒక ప్రైవేట్ పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం స్థలమును పరిశీలించారు. తదుపరి రామాపురం గ్రామ పరిధిలో మరొక పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గవర ్నమెంట్ ఇనిస్టిట్యూషన్ నిర్మాణముల కొరకు 20 ఎకరాల ప్రభుత్వ పరిశీలించామని, నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ జ్యోతి, మండల




రెవిన్యూ ఇన్ స్పెక్టర్ మంత్రిప్రగడ శశిధర్‌తోపాటు ప్రభుత్వ సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సంకటహర చతుర్ధశి

నేరేడుచర్ల జూన్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని చారిత్రాత్మకమైన సోమప్ప దేవాలయంలో మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో సంకటహర చతుర్ధశిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి ఆద్వర్యంలో ఆలయంలోని గణపతి విగ్రహాన్ని, శివలింగాని ్ని ప్రత్యేకంగా అలంకరించారు. గణపతిని, సోమేశ్వరుడిని ప్రత్యేక పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామ పూజ గరికతో చేసి స్వామివారికి ఎర్రటి వస్త్రాల్లో ముడుపు కట్టారు. ఈ ముడుపును మరుసటిరోజు స్వామి వారికి నివేదన చేస్తామని ఇలా చేసినట్లయితే మనసులో ఉన్నటువంటి కోరికలు నెరవేరుతాయని ఇలా 3 వారాలు, 5 వారాలు, 11 వారాలు పాటించడం శుభప్రదమనిశ్రీనివాసశాస్త్రి తెలిపారు. ఈ విధంగా ఆలయంలో ప్రతి సంకటహర చతుర్ధశికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో





పాల్గొన్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, డైరెక్టర్లు సోమయ్య, సైదులు, బాలామణి, నాగు తదితరులు పాల్గొన్నారు.

### జూలై 7న నిర్వహించే మాదిగల కవాతును విజయవంతం చేయండి

రాజాపేట ప్రభాతవార్త:

జూలై 7న నిర్వహించే మాదిగల కవాతును జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో ఎంఈఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా జూలై 7న తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతు సభను మాదిగలు, మాదిగ ఉప కులాలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఎంఈఎఫ నాయకులు అంకిరి విజయ్ కుమార్, పెద్దొల్ల సమ్మయ్య, కోయ కనకయ్య, ఎమ్మెస్ నాయకులు, కొమ్ము వేణు, బిచ్చల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 25 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం నా ్యయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జ్ జిట్టా శ్యాంకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే దుష్పలితాలు, దుష్పరిణామాలు ఈ సదస్సులో విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, అమ్మకం వంటివి చేస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యలు, శిక్షలు గూర్చి పలువురు న్యాయవాదులు ఈ సదస ్సులో విద్యార్థులకు, విద్యార్థినిలకు చక్కగా వివరిస్తారని ఆయన తెలిపారు. న్యాయవాదులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు ఈ కార్య క్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## వైభవంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు జూన్ 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణ, వివిధ రకాల పుష్ప మాలలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, పారాయణములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనములను అమ్మకాలు జరపాలి

మేళ్లచెరువు జూన్ 25 ప్రభాతవార్త

మండల కేం ద్రమైన మేళ్లచెరువులో మంగళవారం వ్యవసాయశాఖ నుంచి లైసెన్స్ పొందిన డీలర్ల మండల స్థాయి దుకాణముల యజమానుల సమావేశంలో మండల వ్యవసాయ అధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో గల విత్తనముల దుకాణదారులంతా రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని కోరారు. వెంటనే రైతులకు బిల్లులు ఇవ్వాలని అన్నారు. దుకాణములలో స్టాక్ రిజిస్టర్లు, నిల్వ బోర్డులు, అన్ని రకాల రిజిస్టర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి నిత్యం నిర్వహించాలని అన్నారు. నాణ్యత లేని నకిలీ విత్తనములు అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల్లో గల విత్తనముల, ఎరువుల, పురుగు మందుల దుకాణముల యజమానులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 96 వేల మొక్కలు నాటడమే లక్ష్యం

నేరేడుచర్ల జూన్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని 17 గ్రామ పంచాయితీల్లో హరితహారం కార్యక్రమంలో 96 వేల మొక ్కలు నాటడమే లక్ష్యమని ఏపీవో శేఖర్ తెలిపారు. మంగళవారంస్థానిక విలేకరులతో మాట్లాడుతూ హరితహారానికి కావలసిన మొక్కలు హరితహారానికి కావలసిన మొక్కలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలలో సిద్ధంగా ఉన్నాయన్నారు. మొత్తం నర్సరీలలో 1.36 లక్షల మొక్కలు సిద్ధంగా ఉండగా ప్రభుత్వ భూములు, ఖాళీ ప్రదేశాలలో మొత్తం 96 వేల మొక్కలు నాటడమే లక్ష్యం అ న్నారు. మిగిలిన మొక్కలను మరో విడత హరితహారం కార్యక్రమానికి అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# విద్యార్థులకు రక్త పరీక్షలు

తిరుమలగిరి ప్రభాతవార్త:



సికిల్ సెల్ అనిమియా దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ.. జీవితాలను చక్కదిద్దుకుందాం, సికిల్ సెల్‌ను ఓడిద్దాం కలిసికట్టుగా నయం చేసుకుందాం అనే నినాదంతో మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా రక్త పరీక్షలు నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నమని విద్యార్థులు వినియోగించుకోవాలని చెప్పారు. ప్రతి నలుగురిలో ఒకరికి సికిల్ సెల్ లక్షణాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తల్లితండ్రుల జన్యు మార్పిడి వలన సికిల్ సెల్ అనీమియా ఎర్ర రక్త కణాలు ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, సీట్లో మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, నర్సింహ రెడ్డి, రమాదేవి, రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు

### -పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్

వేములపల్లి ప్రభాతవార్త:

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అందుబాటులో ఉన్నట్లు పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. విత్తనాలు చిట్టీ పొట్టి రకం 10 కిలోలు, అంకుర్ పద్మ 10 కిలోలు, అంకుర్ 101 10 కిలోలు, కల్కి 369 10 కిలోలు, కలెక్టర్ 10 కిలోలు, ఎంటియు 1010 25 కేజీల ధర రూ.987.50, కేఎన్ఎం 118 25 కేజీలు ధర 987.50, ఎరువులు యూరియా 50 కేజీలకు ధర రూ.266.50, డిఏపి 50 కేజీలకు ధర రూ.1350, 20:20:013:50 కేజీల ధర రూ.1150, అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరమైన రైతులు తమ వ్యవసాయ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, జిరాక్స్ కాపిలను తీసుకొని రావాలన్నారు.



## రైతు రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తం

నాగారం 25 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జాజుల వీరయ్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో రైతులు వ్యవసాయం కోసం బ్యాంకులో రుణాలు తీసుకొని పండిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక బ్యాంకు రుణాలు తీర్చలేక ఎన్నో అవస్థలు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఒకే దఫా రెండు లక్షల రూపాయల రుణమాఫీని ప్రకటించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే విషయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని అన్నారు.

## ఆరెగూడెం పాలసంఘం నూతన కమిటీ

మోత్కూర్,ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన పాలక వర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన చైర్మన్‌గా ముసుకు వెంకట్ రెడ్డి, డైరెక్టర్లుగా కొంతం లింగారెడ్డి, గజ్జి మల్లేష్, బద్దం రాజిరెడ్డి, కొంతం మహేందర్ రెడ్డి, నల్ల హోలియమ్మ, కన్నవేని పరమేష్, గద్దం చంద్రయ్య, సురేందర్, నరేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రిటైర్డ్ హెచ్ఎం తొగిటి మనోహరాచారి వ్యవహరించారు. నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, రైతులు భీంరెడ్డి, నర్సిరెడ్డి, లక్ష్మయ్య, యాకయ్య, స్వామి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డిని కలిసి గిరిజన మోర్చా

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నెల్లిబండ తండకు జనగామ, వరంగల్ జిల్లాను కలిపే రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు ధరావత్ సంతోష్ నాయక్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. సోమవారం న్యూఢిల్లీలోని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 75 లక్షల రోడ్డు సౌకర్యాన్ని వెంటనే నిర్మించాలని కోరారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

తిరుమలగిరి సాగర్, జూన్ 25, ప్రభాతవార్త:



తిరుమలగిరి సాగర్ మండలం కొంపెల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం గ్రామ పౌరుడు షేక్ హజరత్‌అలీ 15 వేల రూపాయలతో నోట్‌పుస్తకాలు, పలకలు, పెన్నులు విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాధికారి తరి రాము, మండల నోడల్ అధికారి శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో మండల ఉప చైర్మన్ దిలీప్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, పాఠశాల చైర్మన్ నాగమణి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, విమల, నరేషాచారి, వాలంటీర్లు రఫియా, బాలమణి, సైదిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు తదితరులు ఉన్నారు.

## పాల సంఘం చైర్మన్‌గా ఎడ్ల భగవంత్ ఏకగ్రీవ ఎన్నిక

మోత్కూర్,ప్రభాతవార్త:



పాలడుగు గ్రామం శివ శంకర్ పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు మంగళవారం సమావేశమై చైర్మన్, డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఎడ్ల భగవంత్‌తో పాటు డైరెక్టర్లుగా ముక్కంల శ్రీశైలం, చెలగొళ్ళ మచ్చగిరిలను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సంఘాన్ని బలోపేతం చేయుటకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ చైర్మన్ ముప్పిడి నర్సయ్య, డైరెక్టర్లు మర్రిపెల్లి యాదయ్య, ముప్పిడి శ్రీను, బరిగెల రాజు, దుద్దు రేణుక, బర్ల రవీందర్ రెడ్డి, బరిగెల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు పంపిణీ

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



మాడ్గులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరం పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థిలు హెల్పింగ్ హ్యాండ్స్ పేరుతో గత సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఒకటి, రెండు, మూడు స్థానాలలో తెలిసిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. 2000 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## రామచంద్రనాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

తిరుమలగిరి ప్రభాతవార్త:



డాక్టర్ రామచంద్రనాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ నాయకులు బానోత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో గిరిజనులు ఉన్నారు. అటువంటి కులానికి చెందిన డాక్టర్ రామచంద్ర నాయక్‌కి మంత్రివర్గంలో విస్తరణలో సముచిత స్థానం కలిగించాలని, నీతికి నిజాయితీకి మారుపేరైన డాక్టర్‌గా పేద ప్రజలకు ఎంతో మందికి సేవ చేస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న లంబాడి జాతికి చెందిన డాక్టర్ రామచంద్రనాయక్‌కి డోర్నకల్ నియోజకవర్గం నుండి మెజార్టీతో గెలిపించారు. అలాంటి డాక్టర్ రామచంద్రనాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. లంబాడీల కోసం అనునిత్యం పోరాడే రామచందర్ నాయక్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన కోరారు.

# పాలకున్ని కాదు, నేను సేవకున్ని

### 124 చెరువుల మరమత్తుకు రూ. 51కోట్లు
### మోరంచ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ప్రతిపాదన
### పాఠశాల మౌళిక సదుపాయాలకు రూ. 140 కోట్లు
### భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు

*భూపాలపల్లి, జూన్25, ప్రభాతవార్త*

నేను ఎంఎల్ఏ అయిన తర్వాత మారాడని కొంత మంది మాట్లాడుతున్నారు, అది సరికాదు, నేను పాలకున్ని కాదు, సేవకున్ని అని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో నియోజక వర్గంలో గండ్లు పడి తెగిన 124 చెరువులను రూ. 51 కోట్లతో మరమ్మతులు చేపించినట్టు, మోరంచ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, అనుమతులు రాగానే పనులను ప్రారంభించటం జరుగు తుందన్నారు. నియోజక వర్గంలోని పలు పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మౌళిక సదుపాయాలు సౌకర్యాల కోసం రూ. 140 కోట్లను కేటాయించామని, భాగిర్తిపేట ఆర్బి నుండి కొడవటంచ రోడ్డుకు రూ.35 కోట్లతో త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించటం జరుగు తుందన్నారు. శాయంపేట, మొగుళ్లపల్లి మండలాలలకు రెండు అంబు లెన్స్ లను అందించామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ లో ఖాళీగా ఉన్న పోస్టు లను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవటం జరిగిందని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆగస్టు 15 లోపు నియోజక వర్గంలోని రైతులందరికిరూ. 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేస్తామని, సకాలంలో పంటలు వేసుకొని ప్రభుత్వానికి రైతులు సహరించాలని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణంకు రూ. 30 లక్షలను కేటాయిస్తామని, భూపాలపల్లి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి తెలంగాణ మంత్రి కొమటిరెడ్డితో ప్రతిపాదనలు పంపించామని, త్వరలో ఆ పనులను ప్రారంభిస్తామన్నారు. ఉద్యోగాలిప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన బ్రోకర్లు వసూలు చేసిన డబ్బులను నెల రోజుల్లో తిరిగి చెల్లించాలని



లేని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మొదటి దశలో ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో ఎలిజిబిలిటి లేని వాళ్ల పేరును తొలగిస్తామని, తిరిగి అట్టి ఇళ్లను రికవరి చేస్తామని, వారం రోజుల్లో మరో 430 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిరుపేదలకు ఇస్తామని, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో నియోజక వర్గంలో ఇండస్ట్రీయల్ పార్క్‌ను 100 ఎకరా లను కేటాయిస్తామని వెల్లడించారు. నియోజక వర్గంలో ఉన్న యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం తీసుకువస్తామని, నియోజక వర్గంలో రూ. 160 కోట్లతో మెడికల్ కాలేజి నిర్మాణ పనులు పూర్తి దశలో ఉన్నా యన్నారు. నియోజక వర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు రూ. 43 కోట్ల పెండింగ్ బిల్లులను అందించామని, రూ. 5 కోట్లతో టేకుమట్ల, రాఘవరెడ్డి పేట బ్రిడ్జి పనులను వచ్చే నెల 10వ తేదీ కల్లా పూర్తవుతామని పేర్కొన్నారు. నియోజక వర్గంలోని ప్రతి గ్రామంకు సగటున రూ. 40 లక్షల వరకు వివిధ అభివృద్ధి పనులకు నిధులను కేటాయించటం జరిగిందని, రానున్న రోజులలో మరన్ని అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తామని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు వివరించారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, నాయకులు అప్పం కిషన్, బాలగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలసిన వ్యవసాయ విస్తరణాధికారులు

*భూపాలపల్లి, జూన్25, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ శర్మను వ్యవసాయ విస్తరణ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసారు. కలెక్టర్‌ను కలసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సునిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, గౌరవ అధ్యక్షులు పోలు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు సుమలత, మనిషా, కోశాధి కారి నాగరాజు, సంయుక్త కార్యదర్శులు అరుణ్, ప్రణయ్, భరత్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడికి న్యాయం జరిగేలా పోలీసింగ్ ఉండాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో సామాన్యుడిని దృష్టిలో పెట్టుకొని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ ఉండాలని, ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన పోలీసులు, అనైతిక చర్యలకు పాల్పడితే, క్రమశిక్షణ చర్యలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని, జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. జిల్లా పోలీసు అధికా రులు శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పోలీసుస్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ పాల్గొని, మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కేసుల్లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ను పెంపొందించి, కేసుల దర్యాప్తును పూర్తి చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో విచారణను త్వరగా పూర్తిచేసి చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, లక్ష్యం నిర్దేశించుకొని విధులు నిర్వహించాలన్నారు. చోరి కేసుల్లో అన్నికోణాల్లో విచారణ చేసి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి





సొత్తును రాబట్టాలన్నారు. ప్రతీ రోజు వాహనాల తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని, జిల్లా పరిధిలో గంజాయి రవాణా దారులు, వినియోగదారులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, చెడు పనులను ఎవరూ ప్రోత్స హించిన ఉపేక్షించేదిలేదని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం సైబర్ క్రైమ్ డీఎస్పీ లు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

### అర్హులకు కొత్త
# రేషన్‌కార్డులు అందజేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్25,ప్రభాతవార్త*



అర్హులైన నిరుపేదలందరికి తక్షణమే కొత్తరేషన్‌కార్డులు అందజేయాలని పివోడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు సామ పావయ్య, పివోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి రజితలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు అందలంటే వారికి రేషన్‌కార్డులు తప్పనిసరి అని అధికారులు అంటున్నారని కార్డులు లేని నిరు పేదలు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారికి కొత్తరేషన్ కార్డులు అందజేసి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలబోయిన కృష్ణ, గువ్వ శ్రీను, కందుకూరి శ్రీను, కళ్యాణ్, రాము, పట్టాభి, మల్లేశం, కళ్యాణి, కల్పన, మునిత, సరిత, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్‌లో పారదర్శకతను పాటించాలి

### -అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*రఘునాథపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :*

రైతులకు సంబంధించిన భూమి రిజిస్ట్రేషన్‌లో అధికారులు పార దర్శకతను పాటించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. తహ సీల్దార్ కార్యా లయంను ఆయన మంగళవారం సందర్శించారు. ఈసంద ర్భంగా ఆయన రిజిస్ట్రేషన్‌కు వచ్చిన స్లాట్లను, రికార్డులను పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల భూ సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించాలని, ఏదేని సమస్యఉంటే ఇరువర్గాల రైతుల రికార్డులను పరిశీలించి నిజాయితీ ఉన్న రైతులు పేరున పట్టాదారు పాస్‌బుక్కులు జారీచేయాలని అన్నారు. రైతులు స్లాట్ బుక్ చేసుకున్న వెంటనే రిజిస్ట్రేషన్ చేసి వారు ఇబ్బందులు పడకుండా చూడా లని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగంధర్, ఆర్ఐ బలరాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా కేంద్రాల వద్ద గుట్కా అమ్మకాలు ?

### ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా నష్టపోతున్న ప్రజలు
### నియంత్రణకు శ్రీకారం చుట్టిన వెంకటాపూర్ ఎస్సై
### గ్రామాల్లో యువతీ యువకులలో అవగాహన కల్పిస్తే బాగుంటుందంటున్న ఆయా గ్రామాల సమాజ హితులు

*ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలో గుడుంబా కేంద్రాల వద్దనే గుట్కాల విక్ర యాలు జోరుగా సాగుతున్నాయి. ఊరూర గుడుంబా ఉండటంతో అక్కడ గుడుంబా త్రాగడానికి వచ్చిన వారు గుట్కా తినే అలవాటు ఉన్నందున అదే చోట గుడుంబా అమ్మకందారులు గుట్కాలను కూడా అమ్ము తున్నారు. అలాగే బెల్ట్ షాపుల్లో కూడా అక్రమ మద్యం అమ్మకాలు, గుట్కాలు, తిను బండారాలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. నిషేధిత గుట్కా విక్రయాలు చేయడం చట్టపరంగా నేరం అయినప్పటికీ గుట్టు చప్పుడు కాకుండా కిరాణం షాపు యజమానులు విచ్చల విడిగా గుట్కాలు అమ్మి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ప్రజల నిస్సహాయత, గుట్కాలకు అడిక్ట్ కావడం గుట్కా వ్యాపారులకు వరంగా మారింది. గుట్కా తినడం వలన క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి బారిన పడుతున్నారు. గుట్కా విక్రయాలపై ఆయా షాపులపై దాడులు నిర్వహించి అమ్మకందారులపై ఎస్సై కేసులు పెట్టడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఒక తను చైతన్యం చేసేందుకు తదుపరి ప్రణా ళిక రూపొందించి ఊరూర కార్య క్రమాలు చేపట్టే యోచ నలో ఎస్సై జక్కుల సతీష్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే రూ. 5 లకు దొరికే



గుట్కాను రూ. 20 నుండి రూ. 30 వరకు అమ్ముతున్నారు. కొన్ని సందర్భాల్లో (కరోనా కాలంలో) ఒక్కొక్క గుట్కా రూ. 50 నుండి రూ. 100 వరకు అమ్మారు. గుట్కా తినడానికి అలవాటు పడిన ప్రజల నుండి దుకాణం యజమానులు తమ ఇష్టానుసారం గుట్కాకు ఒక్కంటికి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడంతో అనా రోగ్యంతో బాధపడటమే గాక ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ నేప థ్యంలో ములుగు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డా. శబరీష్ గుట్కా విక్రయాలపై ఉక్కుపాదం మోపారు. అందులో భాగంగానే పోలీసులు రెండు రోజుల నుండి కిరాణం షాపుల పై దాడులు నిర్వహిస్తున్నారు. అలాగే పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు గుడుంబా కేంద్రాలను కూడా నిషేధించాలని, అక్కడ జరిగే గుడుంబా, గుట్కా అమ్మకాలపై సైతం దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:**
సాంప్రదాయ చేతివృత్తులు, హస్త కళాకారుల ఆర్థికంగా బలోపేతానికి ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలు కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరన విశ్వ కర్మ పథకం సమీక్షిస్తూ ,జిల్లాలో ఇప్పటి వరకు 7627 దరఖాస్తులు రావడం జరిగిందని, వీటిని గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ స్థాయిలలో పరిశీలించి 3771 దరఖాస్తులను జిల్లా స్థాయికి పంపడం జరిగిందని, వీటిలో 2059 దరఖాస్తులను గతంలో రాష్ట్ర స్థాయికి పంపడం జరిగిందని, మిగిలిన 1712 దరఖాస్తులను రాష్ట్రస్థాయి కమిటీకి పంపడానికి జిల్లా కమిటీ ఆమోదం తెలిపిందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటివరకు 1059 దరఖాస్తులను ఆమోదం తెలుపగా అందులో 559 మందికి 7 రోజుల శిక్షణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన వారికి విశ్వకర్మ పథకం లబ్ధి చేకూర్చాలని, విశ్వకర్మ పథకం అమలు, దరఖాస్తు చేసుకునే విధానంపై గ్రామ, పట్టణ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చేతి, కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో సామర్థ్యం మెరుగుపరిచి ఉత్పాదకత నాణ్యత, ఉత్పత్తులను పెంచడం ఈ పథకం ఉద్దేశ్యమని, పథకంలో చేరడం వలన విశ్వకర్మ సర్టిఫికెట్, ఐడి కార్డుతో పాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకొనుటకు కావలసిన శిక్షణ, టూల్స్ కిట్స్, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకం, మార్కెటింగ్ చేసుకొనుటకు మద్దతు లభిస్తుందని అన్నారు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి, ఎరుకల, దర్జీ, చీపుర్లు, బుట్టల తయారీ, బార్బర్, చెప్పులు కుట్టేవారు, పనిముట్లు, తాళాల తయారీ, శిల్పి, స్వర్ణకారులు, ధోభీ, బొమ్మల తయారీ, చేపల వల, దండలు చేసేవారు. తాపీ పని లాంటి 18 కులవృత్తుల వారికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారాల ద్వారా కుల వృత్తులు చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించనుందని అన్నారు. 18 సంవత్సరాలు పైబడిన కుటుంబంలో ఒకరికి మాత్రమే అర్హులని, ఎలాంటి విద్యార్హత లేకున్నా పేరు నమోదు చేసుకోవచ్చని, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉండరాదని అన్నారు. విశ్వకర్మగా పేరు నమోదు కొరకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆన్‌లైన్‌లో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నెంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలని, అట్టి దరఖాస్తులను గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయి అమలు కిమటీకి పంపుతుందని తెలిపారు. ఎంపికైన వారికి రెండు రకాలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రాథమిక నైపుణ్యం ద్వారా 5 నుండి 7 రోజులు, అధునాతన నైపుణ్యాన్నికి 15 రోజులు శిక్షణ అందిస్తూ శిక్షణా కాలంలో ప్రతి రోజు రూ.500 భృతి ఇవ్వడంతో పాటు శిక్షణ అనంతరం రూ.15వేల విలువైన టూల్ కిట్లు, ధృవీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రెండు విడతలుగా లక్ష, రెండు లక్షలు కలిపి మూడు లక్షల వరకు రుణం అందజేయడం జరుగుతుందని, మొదటి విడతలో 5 శాతం వడ్డీతో రూ.లక్ష ఋణం అందజేయడం జరుగుతుందని, 18 నెలల్లో చెల్లించాల్సి ఉంటుందని, రెండో విడతలో రూ.2లక్షలను అందజేయడం జరుగుతుందని, 30 నెలల వ్యశదిలో చెల్లించవలసి ఉంటుందని తెలుపుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ విశ్వకర్మ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా పరిశ్రమల అధికారి జె.రాజేశ్వర్ రెడ్డి, ఎంఎస్ఎంఈ సహాయ సంచాలకులు సుమతి, లీడ్ బ్యాంక్ అధికారి శివ రామకృష్ణ, బీసీ అభివృద్ధి అధికారి యాదయ్య, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారామ్, కమిటీ డొమైన్ ఎక్స్‌పర్ట్స్ డి.లక్ష్మీనారాయణ గౌడ్, ఎన్.మొగులయ్య, ఆర్.నరేందర్, అధికారులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ భూమిని పరిశీలించిన కలెక్టర్



**చిలుకూరు, జూన్ 25 ప్రభాతవార్త :**
మండలంలోని సీతారామపూరం గుట్టలోని ప్రభుత్వ భూమిని మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంకు కావాల్సిన స్దలంను పరిశీలించారు. ఈసందర్భంగా ఆ గుట్టలలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంకు 20 ఎకరాల భూమి అవసరంఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంకు గుట్టలో భూమి అనుకూలంగా ఉంటుందా లేదా అని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ దృవకుమార్, ఆర్ఐ మంత్రిప్రగడ సీతరామచందర్‌రావు, సర్వేయర్ కనకారావు, నాగేశ్వరావు, జూనియర్ అసిస్టేంట్ వీరన్న తదితరులున్నారు.

# పట్టణ పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేసిన ఎస్పీ



**ప్రభాతవార్త, సూర్యాపేట:**
పట్టణ పీఎస్ సరిహద్దులు, పీఎస్ పరిధిలో నమోదయయ్యే నేరస్వభావం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పి సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. పట్టణప రిధిలో అక్రమ కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, రాత్రిపూట యువకుల, ఆకతాయిల కదలికలను పూర్తిగా అరికట్టాలని పట్టణ పోలీసులను ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ పీఎస్, సీసీఎస్ పీఎస్‌లను సందర్శించారు. ఎస్పి వెంట డీఎస్‌పీ రవి, పట్టణ ఎస్ఐలు కుషలవ, లోకేష్, బాలకృష్ణ, మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.


# మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరం

## రాచకొండ సిపి డా॥తరుణ్ జోషి

## యువత శక్తి యుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృదా చేసుకోవద్దు

## పోలీసుల పోరాటంలో యువత పాలుపంచుకోవాలి

**బీబీనగర్, జూన్ 25 ప్రభాతవార్త**
రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరుధించడానికి ప్రభుత్వం కఠినంగా వ్యవహారిస్తుందని, మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరమని, డ్రగ్స్ విష రపయోగం లాంటిదని, కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేసు_ందని రాచకొండ సిపి డా॥ తరుణ్ జోషి పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఆల్ ఇండియా ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(ఎయిమ్స్) ఆస్పత్రిలో ఎయిమ్స్ ఆస్పత్రి బీబీనగర్ పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా రాచకొండ సిపి తరుణ్ జోషి హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ సప్లై చేస్తున్న సంఘవిద్రోహ శక్తుల చేతిలో యువత జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయన్నారు. యువత శక్తి యుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృదా చేసుకోవద్దన్నారు. ఒక్కసారి డ్రగ్స్ వాడిన అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. డ్రగ్స్‌పై పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలు పంచుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నిరోదానికి కేవలం పోలీసు యంత్రాంగమే కాకుండా ప్రజలు కూడా సహకారం అందించాలన్నారు. డ్రగ్స్ నిరోదించడానికి పోలీసు శాఖతో పాటు అన్ని వర్గాల కృషి అవసరం అన్నారు. నిషేదిత డ్రగ్స్ సరఫరా వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ దుర్వినియోగం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాల గురించి చర్చించారు. ప్రొఫెసర్ వికాస్ బాటియా మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పౌరులను రూపొదంఇంచడంలో డ్రగ్స్ ముప్పు నుంచి దూరంగా ఉంచడంలో యోగా పాత్రను తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో భవిష్యత్తులో అత్యధిక డెడ్ డిటెక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా నిలబడటానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డా॥రాహుల్ నారంగ్, మెడికల్ సూపరిండెంట్ అభిషేక్ జగదీష్ , చందర్ అరోరా, అసోసియేట్ ప్రొఫెసర్ సైకియాట్రి డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్ హెచ్ఓడి డా॥సాయి కృష్ణ తిక్క, అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, ఎసిపి రవికిరణ్‌రెడ్డి, సిఐ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ రమేష్, డిప్యూటీ డైరెక్టర్ పి.వర్గీస్, ప్రొఫెసర్ డా॥శ్యామల, అయ్యర్ తదితరులు పాల్గొన్నారు.







# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పి సన్ ప్రీత్ సింగ్



**ప్రభాతవార్త, సూర్యాపేట:**
జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డిని మంగళవారం కోర్టు సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎస్పి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు క్యాలెండర్ నంబర్, కేసు ట్రైయల్స్, లోక్ అదాలత్ నిర్వహణ, కేసుల్లో నేరస్తులకు శిక్షణ అమలు మొదలగు అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జడ్జి అన్నారు. ఎస్పి కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి ఎస్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాంతిభద్రతలు, జిల్లా స్థితిగతులు, ఇంటలిజెన్స్ నిఘా, రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై వారు చర్చించారు. జిల్లా యంత్రాంగాన్ని సమన్వయంతో సమర్ధ వంతంగా పని చేయాలని అన్నారు.

